ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

గురువారం 19, అక్టోబర్ 2023 16 పేజీలు





16వ పేజీలో...

## ధనలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన లక్ష్మీతాయారమ్మ వారు

-సామూహిక కుంకుమ పూజలు నిర్వహించిన భక్తులు



16 లో..

## ఖమ్మం వేగంగా విస్తరిస్తున్న.. నగరం

అత్యధిక సంఖ్యలో ప్రజలు ఇక్కడ ఉండటానికి ఆసక్తి చూపిస్తున్నారు

మురుగు నీటికి కేంద్రంగా ఉన్న లకారం నేడు ప్రజలకు ఆహ్లాద ప్రాంతంగా మారింది

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం వేగంగా విస్తరిస్తున్న నగరం అని, అత్యధిక సంఖ్యలో ప్రజలు ఇక్కడ ఉండటానికి ఆసిక్తి చూపిస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలో బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ఇక్కడ 10వేల లోపు ఉండే గజం నేడు రూ.30 వేలకుపైగా పలకడం ప్రజల ఆస్తుల విలువ పెరిగినట్లు అయిందని, ఇది కేవలం ఇన్ఫ్రాస్ట్రక్చర్‌పై ఖర్చు చేయడం ద్వారానే సాధ్యమైందని అన్నారు.

## యువత ఓట్లపై.. ఫోకస్



2వ పేజీలో...

ప్రభాతవార్త, ఖమ్మం

ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఓటు హక్కును సక్రమంగా వినియోగిం చుకున్నప్పుడే సమర్థవంతమైన ప్రభుత్వం ఏర్పడి ప్రజాస్వామ్యం విజయవంతమవుతుంది. ప్రపంచం లో అధ్యక్షతరహా ప్రభుత్వం పార్లమెంటరీ తరహా ప్రభుత్వాలు ఉన్నాయి. అధిక జనాభా కలిగిన దేశాల్లో పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానం అమలు జరుగుతుంది. భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానం అమలు చేస్తుండడంతో ఓటు ప్రాధాన్యత పెరిగింది. ఓటు విలువ వెలకట్టలేనిది. ఎన్నికలు వచ్చాయంటే పండుగ వాతావరణం నెలకొంటుంది. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగిం చుకుంటారు.

యూత్ ఓట్లతోనే అభ్యర్థుల భవితవ్యం

ప్రశ్నాపత్రాల లీకేజీ, పరీక్షల వాయిదాతో అసంతృప్తి

నిరుద్యోగులను ఆకర్షించేలా చర్యలు



## కలెక్టర్ నిజంగా.. ఆదేశించారా?

ఆయిల్‌ఫెడ్ మట్టితోలకాల్లో వింత ఫ్లెక్సీలు

మైనింగ్ అనుమతులు లేకుండానే తవ్వకాలు

రిస్కంతా కాంట్రాక్టర్లకేనా

మాకేం సంబంధం లేదంటున్న సమాఖ్య

పబ్లిక్‌రంగ సంస్థలో ఇదేమి విధానం

అశ్వారావుపేట-ప్రభాతవార్త : తెలంగాణా ఆయిల్‌ఫెడ్ నర్సరీ నిర్వహణకు ఎర్రమట్టి చాలా అవసరం అనేవిషయాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సీడ్‌లింగ్స్‌ని పలు స్థాయిలో పెంచడానికి ఈ మూలకమే ప్రధానమని కూడా తెలుసు. ఐతే మొక్కల కోసం ఈ మైనర్ మినరల్‌ని సేకరించడంలో.,స్థానిక నూనెగింజల సమాఖ్య అనుసరిస్తున్న విధానం మాత్రం నిబంధనలకు పాతర పెట్టేలా ఉండటం గమనార్హం. పెద్దఎత్తున మట్టిని సమీకరించేందుకు వీళ్ళు ప్రైవేటు వ్యక్తులు కొందరికి కాంట్రాక్టు ఇచ్చేసి చేతులు దులిపేసుకున్నారు.

8 లో..



2లో...

## బయ్యారంలో బిఆర్ఎస్‌కు.. భారీ షాక్

బీఆర్ఎస్‌కు ప్రజాప్రతినిధుల మూకుమ్మడి రాజీనామాలు

పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



## సీసీ కెమెరాల పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల

9లో...

## మేమిద్దరం.. ఒక్కటే

రెచ్చగొడతారని పట్టింపు వద్దు : పొంగులేటి

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకొంటాం

అధికార మదం నిరంకుశత్వానికి నిదర్శనం

పాలేరు, ఖమ్మం మాకు రెండుకళ్లు

ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి, తుమ్మల

తుమ్మల నాగేశ్వరరావు



2వ పేజీలో...

# యువత ఓట్లపై పోకస్

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల భవితవ్యం ఓటర్లపై ఆధారపడి ఉంటుంది. అందుకే అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం సర్వసాధారణం.

ఒకటికి నాలుగుసార్లు ఓటర్ల ఇండ్ల చుట్టు తిరుగుతూ ఓటు వేసి గెలిపించాలని కోరుతుంటారు. ఈ క్రమంలోనే ప్రతి 5 సంవత్సరాలకొకసారి ఎన్నికలు నిర్వహిస్తారు. రాష్ట్రంలో నవంబర్ 30న శాసనసభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈసారి ఎన్నికల్లో యువత ఓట్లు ప్రధాన భూమిక వహించనున్నాయి. యూత్ ఓట్లు పెరగడంతో అభ్యర్థుల భవితవ్యం వారిపైనే ఆధారపడిందని అనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత అధికారపార్టీ బిఆర్ఎస్ మీద కొంతమేరకు గుర్రుగా ఉంది. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని సిఎం కెసిఆర్ ప్రకటించి అమలు చేయలేదు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు కూడా సకాలంలో జారీ చేయలేదని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యువజనసంఘాలు, రాజకీయపక్షాలు ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ఎన్నోసార్లు ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టిఎస్‌పిఎస్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్ 2 పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకవ్వడం పరీక్షలు వాయిదా పడడం వ్యవహారం కోర్టు దాకా వెళ్లిన సంగతి తెలిసిందే. ఉపాధ్యాయ నియామకపరీక్ష నవంబర్ 20 నుంచి 30 వరకు జరగాల్సివుండగా వాయిదా పడింది. టిఆర్‌టి నోటిఫికేషన్‌లో కేవలం 5089 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయడం గడిచిన ఐదు సంవత్సరాలలో యువత విద్య, ఉద్యోగాల పరంగా కొంత నష్టపోవడం తదితరసమస్యలు అధికార పార్టీ అభ్యర్థులపై ప్రభావం చూపనున్నాయి. అనుకోని విధంగా యువత ఓట్లు పెరగడంతో వాళ్లను తమవైపు తిప్పుకునేందుకు అన్ని రాజకీయపక్షాల అభ్యర్థులు నానా పాట్లు పడుతున్నారు. కాని యువత ఏమి చేయనుందో వేచిచూడాల్సిందే. ఈసారి ఎలక్షన్ కమిషన్ కూడా ఓటర్ల నమోదు విషయంలో విస్తృత ప్రచారం చేపట్టింది. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికారులను అప్రమత్తం చేసి 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ఓటర్ల సంఖ్య పెరిగింది. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ గ్రామాల్లో, పట్టణాల్లో యూత్‌ను తమవైపు తిప్పుకునేందుకు ఇన్‌చార్జిలను నియమించింది. సదరు ఇన్‌చార్జిలు వారితో నిత్యం మాట్లాడడం చర్చలు చేయడం కొనసాగుతుంది. యువతను అనుకూలంగా మలుచుకోకపోతే జరిగే నష్టాన్ని గుర్తించిన బిఆర్ఎస్ ముందస్తుగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి క్షేత్రస్థాయిలో ముందుకు సాగుతుంది. అదే విధంగా కాంగ్రెస్, బిజెపి తదితర పార్టీలు కూడా తాము అధికారంలోకి రాగానే పెద్దఎత్తున ఉద్యోగాలు భర్తీ చేస్తామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వారిని ఆకర్షించేలా చర్యలు తీసుకుంటున్నాయి.

అభ్యర్థుల గెలుపోటములు యూత్ ఓట్లపై ఆధారపడడంతో రాజకీయ పక్షాలన్ని వారిపైనే ప్రత్యేక దృష్టి సారించాయి.ఇదిలా ఉండగా వేల రూపాయలు వెచ్చించి నిరుద్యోగులు కోచింగ్‌లు తీసుకున్నారు. ప్రశ్నాపత్రాలు లీకవ్వడం పరీక్షలు వాయిదా పడడంతో తిరిగి ఇంటి ముఖం పట్టారు. దీంతో తాము ఎంతో నష్టపోయామని నిరుద్యోగులు వాపోతున్నారు. నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేసేవారికూడా సెలవులు పెట్టుకొని కోచింగ్‌లకు వెళ్లారు. నెలలతరబడి కోచింగ్‌లు తీసుకున్నారు. ఒక్కసారిగా ప్రశ్నాపత్రాలు లీకవ్వడం పరీక్షలు వాయిదా పడడం వారిని తీవ్ర మనస్తాపానికి గురి చేసింది. దీంతో నష్టపోయామనే ఆవేదన వారిని వెంటాడుతుంది. ఎన్నికల ప్రక్రియ కొత్త ప్రభుత్వం ఏర్పడి తిరిగి పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు భర్తీ చేసే సరికి సమయం పట్టనుంది. ఈ క్రమంలో తీసకున్న కోచింగ్‌తో ప్రయోజనం లేకుండా పోతుందని నిరుద్యోగులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ జరగబోయే ఎన్నికల్లో యూత్ ఓట్లు పార్టీల అభ్యర్థులపై ప్రభావం చూపి వారి భవితవ్యాన్ని నిర్ణయించనున్నాయి.

# మేమిద్దరం ఒక్కటే

**ప్రభాతవార్త, ఖమ్మం అక్టోబర్ 18 :**

మేమిద్దరం ఒక్కటే...రెచ్చగొడతారని పట్టింపు వద్దు...కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకొంటాం అధికార మదం నిరంకుశత్వానికి నిదర్శనం రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే మా ఉమ్మడి లక్ష్యంగా పనిచేస్తామని తెలంగాణ కాంగ్రెస్ ప్రచారకమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సాయంత్రం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెషన్ హాల్లో కూసుమంచి, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాల ముఖ్యనాయకులు కార్యకర్తల ఆత్మీయసమావేశంలో వారు మాట్లాడారు. నాకు ఖమ్మం అయిన పొంగులేటికి పాలేరు అయినా మా ఇద్దరిదీ ఒక్కటే లక్ష్యమని అక్కడ ఆయన ఇక్కడ నేను కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకొంటూ ఇద్దరం కలిసి ఒక్కటిగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాల్లో కాంగ్రెస్ ను ఖచ్చితంగా గెలిపించి తీరుతామని స్పష్టం చేశారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకొంటామని ఏ కష్టం వచ్చినా మేమున్నాం అనే ధైర్యాన్ని పక్కాగా కల్పిస్తామని ఇచ్చిన మాటకి కట్టుబడి ఉంటామన్నారు. నమంబర్ 30వ తేదీ న జరుగనున్న ఎన్నికల పోలింగ్‌లో కార్యకర్తల కళ్లల్లో ఆనందం చూడాలనే తపన తాపత్రయం ఉందని ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లో కొనసాగుతున్న తాము భవిష్యత్తుల్లో ఇదే పద్ధతిని పాటిస్తామన్నారు పాలేరు కు పెద్దపాలేరుగా ఉంటానన్న మాట నిలుపుకున్నానని అదేరకంగా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అనేకమంది రెచ్చగొడతారని అలాంటి పట్టింపులకు పోకుండా కాంగ్రెస్ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అధికారం లేకున్నా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అనేకకేసులతో భయభ్రాంతులకు గురి చేసినా ఏళ్ల తరబడి పార్టీనంటుపెట్టుకునే ఉన్న నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. అంతా సమిష్టిగా పనిచేసి నిరంకుశ ప్రభుత్వానికి చెంపపెట్టులాగా విజయాన్ని అందించాలని కోరారు. అధికార మదం నెత్తికెక్కి అహంకారంతో వ్యవహరిస్తున్న కేసిఆర్ ను ఇంటికే పరిమితంచేయాలన్నారు. మాయమాటలతో కేసిఆర్ ఇంతకాలం పాలన సాగించారని రాబోవు ఎన్నికల్లో వారి ఆటలు సాగవని హెచ్చరించారు. ఆత్మీయ సమ్మేళంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు తుమ్మల, పొంగులేటి నినాదాలు చేసి పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. ఈ సమావేశంలో నాయకులు మువ్వ విజయ్‌బాబు, బాలసాని లక్ష్మీనారాయణ, సాధు రమేష్‌రెడ్డి, మద్దినేని స్వర్ణకుమారి, కార్పొరేటర్లు కమర్తపు మురళి, చావా నారాయణరావు 3 మండలాల పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ అక్రమంగా నగదు, మద్యం తరలించకుండా పటిష్టమైన నిఘా

**పోలీస్ కమిషనర్‌తో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశం**

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం, అక్టోబర్, 18, ప్రభాతవార్థ ః**

శాసన సభ సాధారణ ఎన్నికల వేళ, అక్రమంగా నగదు, మద్యం తరలించకుండా పటిష్టమైన నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ బుధవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, ఏసీపీలు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎస్‌హెచ్‌వోలు, బ్యాంకర్లు, పెట్రోల్ బంక్ యజమానులతో ఎన్నికల నిమిత్తం అక్రమ నగదు, మద్యం, పెద్ద మొత్తంలో వస్తు రవాణా నియంత్రణపై పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఎన్నికల దృష్ట్యా జిల్లాలో నగదు, మద్యం రవాణాపైఉన్న నిబంధనలను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే నిఘా బృందాలు ఏర్పాటు చేసి, అంతరాష్ట్ర, అంతరజిల్లా, జిల్లా చెక్ పోస్టుల ద్వారా నిఘా బృందాల ద్వారా విస్తృత తనిఖీలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో షెడ్యూల్ విడుదల నుండి ఇప్పటివరకు రూ. 1 కోటి 57లక్షలు 38వేల 820లు సీజ్ చేసినట్లు ఆయన అన్నారు. ఇందులో రూ. 88లక్షల 48వేల 640లకు సంబంధించి, 44కేసులో ఆధారాలు సమర్పించగా తిరిగి అప్పగించినట్లు, ఇంకనూ 26కేసుల్లో రూ. 69లక్షల 10వేల 180లకు ఆదారాలు సమర్పించాల్సి ఉందన్నారు. ఎస్ఎస్టీ బృందాలు గురువారం నుండి తమ విదులు చేపడతాయన్నారు. సి విజిల్ యాప్ పై యువతలో విస్తృతప్రచారం చేయాలని, యువతతో సమావేశాలు నిర్వహించి, పెద్ద సంఖ్యలో సి విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ స్ధాయిలో ఇవిఎం స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్, కమీషనింగ్, కేంద్రాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ నెల 20న రాండమైజేషన్ తర్వాత ఇవిఎంలను నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్‌లకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. నవంబర్ 18 నుండి 22మధ్య కమిషనింగ్ ప్రక్రియ ఉంటుందని ఆయన అన్నారు. ఈ సమీక్షలో పోలీస్ కమీషనర్ విష్ణుఎస్ వారియర్ మాట్లాడుతూ... పెట్రోల్ బంక్ నుండి రోజువారి నగదు బ్యాంకుల్లో జమకు వెళ్ళేటప్పుడు నగదు జమ రశీదుల పుస్తకం ఉండాలని, గతరోజు బ్యాంకుల్లో జమచేసినట్ల బ్యాంకు సీలును సరిచూడాలని, బ్యాంకులో జమచేసిన రశీదు సంబందిత ఎస్‌హెచ్‌వోకు చూపాలని ఆయన అన్నారు. బ్యాంకుల నుండి ఏటీఎంలకు నగదు రవాణా అయ్యే వాహనాల వివరాలు సమర్పించాలని వాహనాల్లో నగదుకు సంబంధించి పూర్తి ఆదారాలు ఉండాలని ఆయన అన్నారు. జిల్లాలో ఉన్న 7బస్ స్టాండ్‌లు, 14రైల్వే స్టేషన్లలో 24గంటల నిఘా పెట్టి తనిఖీలు చేపట్టాలన్నారు. సి విజిల్ యాప్‌ను గ్రామ పోలీస్ అధికారులు, అన్ని పోలీస్ స్టేషన్లలోని పోలీస్ అధికారులు డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన తెలిపారు. నిఘా పకడ్బందీగా చేపట్టి నగదు, మద్యం అక్రమ రవాణా నియంత్రించాలని సీపీ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, డి మధుసూదన్‌నాయక్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణసహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, అదనపు డీసీపీ ప్రసాద్‌రావు, డీసీవో విజయకుమారి, ఆర్డీవోలు, ఏసీపీలు, ఎల్డిఎం శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్, బ్యాంకర్లు, పెట్రోల్ బంక్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసి గిరిజనులకు ఎస్టి కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు**

**చర్ల ప్రభాతవార్త:**

చర్ల సిపిఐ పార్టీ కార్యాయంలో మండల కార్యదర్శి నూప పోతయ్య అధ్యక్షతన బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ..చర్ల మండలంలో మూడు తరాలుగా జీవిస్తున్న మూలవాసులైన ఆదివాసి గిరిజనులకు ఎస్టి కులదృవీకరణ సర్టిఫికేట్స్ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, వలస సాకుతో ఎస్టి కుల సర్టిఫికేట్స్ నిలిపివేయడం వలన చదువుకున్న భవిష్యత్‌లో చదుకోవాల్సిన పిల్లల భవిష్యత్ అగమ్యగోచరంగా ఉందని పిల్లల భవిష్యత్‌ని దృష్టిలో పెట్టుకొని ఎస్టి సర్టిఫికేట్స్ ఇచ్చేలా వెంటనే తెలంగాణ గెజిట్‌లో తెగను చేర్చాలని, సర్టిఫికెట్స్ వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజి, ఎంపిటీసి తెల్లం లక్ష్మీనారాయణ. సర్పంచ్ కారం సమ్మయ్య. మాజీ సర్పంచ్ నూప తిరుపతి రావు పాల్గొన్నారు.




## పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా ఉండాలి

**ఖమ్మం,అక్టోబర్ 18, ప్రభాతవార్త ః**

ఎన్నికల విదులు కీలకమైనవని, ఏ దశలోనూ పొరపాట్లు జరగకుండా, పూర్తి అవగాహనతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ బుధవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఖమ్మం నియోజకవర్గ స్దాయి మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులకు సీవో, ఏపీవోల విధులపై చేపట్టిన శిక్షణ, అవగాహనా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పీవో, ఏపీవో పోలింగ్, పోలింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ యంత్రాల సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్బంంలో సాంకేతిక సమస్యలు ఎదురయినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు 1,2,3లు ఎన్నికల సందర్బంలో ఏఏ విధులు నిర్వర్తించాలో మార్గదర్శకాల మేరకు నడుచుకోవాలన్నారు. మాక్ పోల్ పూర్తి అయ్యాక సంఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించాలి... క్యూ నిర్వహణ ఏలా చేయాలి, ఓటర్ల గుర్తింపు ఏ విధంగా చేపట్టాలి, ఓటింగ్ తర్వాత క్లోజ్ బటన్, ఓటింగ్ యంత్రాల సీలింగ్, ఎన్నికల పత్రాల సీలింగ్, చట్టబద్ధమైన పారాలు పూర్తింపులపై అవగాహణ కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల సంఘంచే జారీ చేసిన పీవో హ్యాండ్ బుక్, పూర్తిగా చదివి, ఏ సమయంలో ఏం చేయాలి. తూచ తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రేయినర్లు శ్రీరామ్, మదన్‌గోపాల్‌లు పవర్ పాయిట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ అధికారుల విధులు, బాద్యతలపై పూర్తి అవగాహన కల్పించారు. ఓటింగ్ యంత్రాలపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, సీపీవో ఏ శ్రీనివాస్, నియోజకవర్గ స్దాయి మాస్టర్ శిక్షకులు పాల్గొన్నారు.

## బయ్యారంలో బిఆర్ఎస్‌కు భారీ షాక్

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త**

ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. నియో జకవర్గంలో బయ్యారానికి చెందిన 9మంది సర్పంచ్‌లు, ఆరుగురు ఉప సర్పంచ్‌లు, 2ఎంపిటిసిలు, 5పిఎసిఎస్ డైరెక్టర్లు, పలువురు వార్డు సభ్యులు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఈ సందర్భంగా బుధవారం వారందరు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చం దర్‌రెడ్డి, ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పోకడలు, ఆమె భర్త హరిసింగ్ విధానాలు నచ్చక తాము బిఆర్ఎస్ పార్టీని వీడామన్నారు. కాంగ్రెస్ పార్టీలో అయితేనే తమకు సముచిత గౌరవం లభిస్తుందని కాంగ్రెస్ కండువా కప్పుకున్నట్లు వారు తెలిపారు. ఏది ఏమైనా ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ఇదే పెద్ద ఎదురుదెబ్బ అని నియోజకవర్గ రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ

**ఎస్‌బిఐటీ, ఆర్జెసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ**

**ఖమ్మం విద్యావిభాగం,అక్టోబర్ 18, ప్రభాతవార్త ః**

తెలంగాణ ప్రాంత సంస్కృతి, సాంప్రదదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ఎస్‌బిఐటీ, ఆర్జేసీ విద్యా సంస్దల అధినేత గుండాల కృష్ణ బుధవారం పేర్కొన్నారు. ఖమ్మం ట్రంక్ రోడ్ ప్రాంతంలో గల ఆర్జేసీ విద్యా సంస్దల ప్రాంగణంలో విద్యార్థులు బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... తెలంగాణా రాష్ట్ర పంగుగ బతుకమ్మ పండుగని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ఈ పండుగను 2014లో అధికారికంగా నిర్వహించిందని తెలిపారు తెలంగాదణా ఉద్యమం సందర్బంగా వివిధ దేశాలలో నివసిస్తున్న తెలంగాణ ప్రజలు బతుకమ్మ పండుగను జరుపుకొని ఈ పండుగ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని వెల్లడించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంటన గుండాల కవిత, ఖమ్మం నగర మహిళా ప్రముఖురాలు యర్రం లక్ష్మీ, డిగ్రి అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ లింగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ లక్ష్మీపతి, ఇన్‌చార్జీ ఉపేందర్, వెంకటరెడ్డి సునంద, జ్యోతిర్మయిలతో పాటు పలువురు అద్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా శరన్నవరాత్రి మహోత్సవాలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో వేంచేసి ఉన్న శ్రీఉమారామ లింగేశ్వర స్వామి వారి ఆలయం నందు శ్రీఉమాదేవి శ్రీలలితాత్రిపురసుందరీదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిదంగా శ్రీలలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలోని అమ్మవారి అన్నపూర్ణాదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శిల్పినగర్‌లోని శ్రీగాయత్రి అమ్మవారి కూష్మాండ దుర్గాదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# ప్రజల ప్రాణాలు పోవాలా...?

**-నాలుగు మద్యం షాపులకు అనుబంధంగా 1200 బెల్టు షాపులా...! -గ్రామాల్లో యథేచ్ఛగా బెల్టు షాపులు -ఒక్కో గ్రామంలో 5 నుండి 10 బెల్టు షాపులు-నియంత్రణ చర్యలు మరిచిన అధికారులు**

*కొణిజర్ల,అక్టోబర్18,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అనుమతి ఉన్న మద్యం షాపులు కేవలం నాలుగు మాత్రమే. వాటికి అనుబంధంగా ఒక్కో గ్రామంలో ఐదు నుండి 10 వరకు ఏ విధమైన అనుమతి లేకుండా బెల్టు షాపులు నిర్వహిస్తుండటంతో ప్రజలు ఏ విధమైన అడ్డు అదుపు లేకుండా మద్యాన్ని స్వీకరించి అనారోగ్యం పాలై చివరికి తమ ప్రాణాలు కూడా కోల్పోవడం జరుగుతుంది. గ్రామీణ ప్రజలు ఎక్కువ శాతం కూలి పనులకు వెళ్లి తమ కుటుంబాలను పోషించుకుంటూ జీవనం కొనసాగించడం జరుగుతుంది. ఈ క్రమంలో మద్యం సేవించే వారు కూడా పేద ప్రజలే కావడం గమనార్హం. రోజు తమ దినచర్యలో భాగంగా కూలి పనులకు వెళ్లి తిరిగి తమ గృహలక్ష్మి వచ్చే క్రమంలో దారిలోనే మద్యం సేవించి తమ జేబు ఖాళీ చేసుకోవడం, కనీసం ఇళ్ళు కూడా గడవక సరైన ఆహారం తీసుకోకపోవడం, మితిమీరి మద్యం తీసుకోకపోవడంతో కొంతకాలానికి అనారోగ్యం బారిన పడడం, కనీస వైద్యం చేయించుకుందామనుకున్నా అంతే పాపం ఇళ్ళే గడవడం కష్టం కావడంతో చేసేది ఏమి లేక ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. ఈ పరిస్థితికి ప్రధాన కారణం గ్రామాల్లో అనుమతులు లేని మద్యం దుకాణాలు యదేచ్ఛగా వెలసి వెలవడం వాటి నియంత్రణకు ప్రత్యేకంగా అధికారులు ఉన్నా కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంతో వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు. అసలు కొణిజర్ల మండలానికి కేవలం నాలుగు మాత్రమే మద్యం దుకాణాలకు అనుమతి ఉంది. అదే మండలంలో 27 గ్రామపంచాయతీలు ఉండగా ఒక్కో గ్రామంలో తక్కువలో తక్కువగా ఐదు నుండి 10 మద్యం దుకాణాలు వెలవడం, వాటికి కూడా అదే మండలంలో అనుమతి పొందిన ఆ నాలుగు మద్యం దుకాణాల నుండే మద్యం సరఫరా చేయడం గమనార్హం. ఈ తంతు అంతా అధికారులు అండదండలతోనే జరుగుతుందనే వాదన ప్రజల్లో వినబడుతున్న చర్చ అసలే ఎన్నికల సమయం కావడం నాయకులు గ్రామాల్లోకి బయల్దేరి సామాన్య ప్రజలను ప్రసన్నం చేసుకోవడం కోసం వారు ఉపయోగించు ప్రధాన అస్త్రం ఉచితంగా మద్యం అందించి ఓట్లు రాబట్టుకోవడం అందరికి తెలిసిన విషయం. ఈ తరుణంలో అదే సామాన్య ప్రజలు మితిమీరి మద్యం తీసుకోవడం వలన వారి ఆరోగ్యం చెడిపోయి, చివరికి తమ ప్రాణాలు కోల్పోయే పరిస్థితి కూడా ఉండని పలువురు ప్రజలు కోరుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి గ్రామాల్లో అనుమతులు లేని బెల్టు షాపులను గుర్తించి వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## ముచ్చర్లలో మద్యం బాటిళ్లు స్వాధీనం

*కామేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన అప్పన బాబు బెల్ట్ షాపులో మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ బుధవారం తెలిపారు.నిబంధనలకు విరుద్దంగా అక్రమంగా మద్యం బాటిళ్ళను విక్రయిస్తుండగా 11బాటిళ్లను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## నేడు బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

*కామేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాసురోడ్డులో గురువారం ఉదయం 10గంటలకు బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయంను ఎమ్మెల్యే అభ్యర్ధి బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు బుధవారం తెలిపారు.పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు ,మండల నాయకులు, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్‌లు, డైరెక్టర్‌లు, రైతుబంధు అధ్యక్షులు, వార్డు మెంబర్లు, మండల యువజన నాయకులు, ఎస్టీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, మైనార్టీ నాయకులు సకాలంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మద్దులపల్లిలో బతుకమ్మ సంబరాలు



*ఖమ్మం రూరల్, అక్టోబర్ 18, ప్రభాత వార్త*

ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో ఐదోరోజు బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆడిపాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామదీపిక సుగుణ, మద్దులపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి, తూమాటి నాగమణి, కొప్పుల యశోద, సప్పిడి రమాదేవి, తూమాటి ఆదిలక్ష్మి, కర్లపూడి రాణి, గుడిబండ్ల సంతోషం, రెంటాల గురవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో ధనలక్ష్మి అలంకారంలో అమ్మవారి దర్శనం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*





దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అష్టోత్తర శతనామావళి, కుంకుమార్చన తదితర కార్యక్రమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామంలో వెలసి ఉన్న కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు అమ్మవారు మహాలక్ష్మిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నడికుడి గ్రామం వద్ద శ్రీకాళికాదేవి అమ్మవారి దేవాలయంలో, ములకపాడు, దుమ్ముగూడెం బండిరేవు తదితర గ్రామాల్లో మండపాల్లో కొలువైన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఉచిత హోమియోపతి వైద్యశిబిరం విజయవంతం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు బుధవారం నిర్వహించిన ఉచిత హోమియోపతి వైద్యశిభిరం విజయవంతం అయ్యింది. పర్ణశాల హోమియోపతి వైద్యాధికారి డా.రాజేష్ బాబు ఆధ్వర్యంలో ఈ వైద్యశిభిరాన్ని నిర్వహించారు.ఈ శిభిరంలో సుమారు 85 మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా హోమియోపతి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.రాజేష్‌బాబు ప్రజలతో మాట్లాడుతూ .. హోమియోపతి వైద్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. దీర్ఘకాలిక వ్యాధులకు హోమియోపతి వైద్యంలో మంచి పరిష్కారం లభిస్తుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.వో మహబూబ్, ఆశావర్కర్‌లు వెంకటలక్ష్మి, స్వరూప, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మదన్‌లాల్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ చైర్మన్



*వైరారూరల్, అక్టోబర్18,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో ఉన్న మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో జరిగే దేవి నవరాత్రుల మహోత్సవ సందర్భంగా ఈ నెల22న జరిగే బతుకమ్మ సంబరాల్లో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్‌ను పాల్గొనాలని ఆలయ కమిటీ చైరనమన్ ఓర్సు శ్రీనివాసరావు ఆహ్వాన పత్రికను మదన్‌లాల్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ ఓర్సు శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, శీలం వెంకట్రామిరెడ్డి, వల్లెపు రాము, బత్తుల లింగారావు, బత్తుల వెంకటేష్, బండారు వాసు, దేవళ్ళ శ్రీను, బత్తుల ఫణి, దేవళ్ళ శ్రీరాములు, వేముల శివ, వేముల రవి, చింతల రామస్వామి, ఓర్సు రాజు, దేవళ్ళ క్రిష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజాప్రతినిధులతో మదన్‌లాల్ సమావేశం



*వైరారూరల్,అక్టోబర్18,ప్రభాతవార్త:*

వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ బుధవారం వైరాలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు కౌన్సిలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ సంక్షేమ పథకాలను తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించే విధంగా ప్రతిఒక్కరిని కలవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అబివృద్ధి సంక్షేమం అంటే గుర్తుకు వచ్చేది ముఖ్యమంత్రి కెసిఆర్ అని, రానున్న 40 రోజుల్లో ప్రతి బిఆర్ఎస్ సైనికుడు ప్రచారంలో ముందుకు సాగి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారయత్నం..!

### యువకుడిని పట్టుకుని దేహశుద్ధి చేసిన స్దానికులు

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

ఒంటరిగా ఉన్న మైనర్ బాలిక ఇంట్లోకి యువకుడు ప్రవేశించి అత్యాచారయత్నానికి పాల్పడిన సంఘటన తిరుమలాయపాలెం మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.... మండంలోని బచ్చోడు గ్రామానికి చెందిన ఓ బాలిక ఓ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతుంది. మంగళవారం ఉదయం బాలిక ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఇంట్లో ప్రవేశించిన చింతల అశోక్ అనే యువకుడు ఆ బాలికపై బలాత్కారం చేయబోయాడు. దీంతో ఆ బాలిక కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు, బంధువులు, తల్లి రావడంతో ఆ యువకుడు గోడ దూకి పారిపోయాడు. ఇది గమనించిన స్దానికులు యువుకుడిని పట్టుకొని దేహశుద్ది చేసినట్లు సమాచారం. అనంతరం స్దానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. కాగా చింతల అశోక్ బంధువులు, కుటుంబ సభ్యులు మరునాడు ఉదయం బాలిక ఇంట్లోకి ప్రవేశించి దూషించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.




# జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ జి.చీన్యా అధ్యక్షతన ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, కళాశాల మహిళా లెక్చరర్లు, మహిళా బోధనేతర సిబ్బంది అందరూ కలిసి సాంప్రదాయ నడుమ వేడుక, వలురకాల పూలతో బతుకమ్మలు తయారు చేసి, ప్రకృతి పాటలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ముందుగా అందరూ పేర్చిన బతుకమ్మలను కళాశాలలో గల సరస్వతి దేవి విగ్రహం వద్ద తల్లికి పూలమాలవేసి నమస్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.చీన్యా మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం, బతుకమ్మ సంబరాలు అట్టాహాసముగా, తెలంగాణ ఆడపడుచులు ప్రపంచం నలుమూలల్లో బతుకమ్మ సాంప్రదాయాలను అట్టహాసముగా ఘనంగా నిర్వహిస్తున్నారని, బతుకమ్మ అంటే అమ్మవారిని పూల రూపంలో ఆవాహన చేసి ఆరాధించే పండుగ అని అన్నారు. ఈ తరుణంలో కళాశాలలో బతుకమ్మ జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఏజీఎంఓ సిహెచ్.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆశ్వయుజ అమావాస్య నాడు ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమయే సంబరాలు సాగి, సద్దుల బతుకమ్మ రోజు గౌరమ్మ సాగానంపడంతో ముగుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ జి.శ్రీనివాస్ సీనియర్ అధ్యాపకులు, ఎన్.ఎస్ కుమార్, పి. వీవీఎస్ఎన్ మూర్తి, ముకుంద లైబ్రరీ మేడం పద్మావతి, సాహితీ, నరేష్, జరీనా భాను, శివ రేష్మ, శ్రీలత, లక్ష్మి దీపిక, ఉమా, ఆదిలక్ష్మి, గోరిమ మున్ని, హుస్సేన్, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.



## ఘనంగా బతుకమ్మ వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను బుధవారం కళాశాల సిబ్బంది విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.



కళాశాలకు గురువారం నుండి దసరా సెలవులు ఉన్న నేపథ్యంలో విద్యార్థులు తమ తమ ఇంటి వద్ద నుండి బతుకమ్మలను అందంగా పేర్చి కళాశాలకు తీసుకుని వచ్చారు. కళాశాలలో బతుకమ్మలను పేర్చి ఆటపాటలు పాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. విద్యార్థులు తమ తమ ఇండ్లలో దసరా పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని, కుటుంబాలు సంతోషంగా ఉండాలని తన ఆశీస్సులను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరిని కలిసిన
# టిఎన్టియూసి నాయకులు



సారపాక,ప్రభాతవార్త :
బుధవారం రాజమండ్రిలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని రాజమండ్రిలో బూర్గంపహాడ్ మండల టిడిపి అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు మరియు ఐటిసి, టిఎన్టియూసి అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్, చైర్మన్ గల్లా నాగభూషయ్య టిడిపి నాయకులు కాకర్ల సత్యనారాయణ, అశ్వాపురం హెవీ వాటర్ ప్లాంట్ టిఎన్టియూసి నాయకులకు కూరపాటి శ్రీనివాసరావు కలిసి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు అరెస్టు తమను ఎంతో బాధిస్తుందని ఆయన త్వరలోనే కడిగిన ముత్యంలా బయటికి వస్తారని ఆకాంక్షిస్తున్నామని భువనేశ్వరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, పోలీస్ బ్యూరో సభ్యులు భక్కిని నరసింహులు, రాష్ట్ర నాయకులు నన్నూరి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మి అలంకారంలో అమ్మవారి దర్శనం

సారపాక, ప్రభాతవార్త:
సాకేతపురి వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో అష్టాదశ 18వ శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని బుధవారం ధనలక్ష్మీగా అలంకరించారు. మంగళవారం జరిగిన అన్నపూర్ణాదేవి అవతారం సందర్భంగా, శాకంబరీగా అలంకరించిన కూరగాయలతో అన్నప్రసాదాన్ని తయారు చేసి బుధవారం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని బూర్గంపహాడ్ ఎస్ఐ రాజ్‌కుమార్ ప్రారంభించారు. సుమారు 20000 మందికి అన్న ప్రసాదం అందించారు. అదేవిధంగా భద్రాచలంలో గల సరోజినీ వృద్ధ ఆశ్రమం వృద్ధులకు అన్న ప్రసాదాన్ని పంపారు. ఈ కార్యక్రమంలో సాకేతపురి వర్తక సంఘం, ఉత్సవ సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వి సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, ట్రెజరర్ గోపి కిషోర్, సభ్యులు గోవర్ధన్, కమల్ సాహు, సింగమనేని భాస్కర్, క్లైఫ్ అంకిరెడ్డి, తవిటిశెట్టి లక్ష్మీనారాయణ, అందే శివశంకర్, రామకృష్ణారెడ్డి, భద్రు చంద్రశేఖర్, మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుల ఎంపిక

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



ఈనెల 21వవ తేదీన హైదరాబాద్‌లోని షేక్ పేటలో జరిగే రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ నుండి 8 మంది క్రీడాకారులు, ఒక క్రీడాకారిని ఎంపికైనట్లు సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొంది బంగారు పథకాలు సాధించిన వారిని వచ్చే నెలలో బెంగళూరులో జరిగే జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు అర్హత పొందుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వి.మల్లేష్, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు లాయర్ తిరుమలరావు, జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, టి.వంసతరావు, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు ఈ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## యువకులకు వాలీబాల్ కిట్లు అందజేసిన ఎస్ఐలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
మండల పరిధిలోని చెరువు సింగారం గ్రామానికి చెందిన గొత్తికోయ యువకులకు బుధవారం వాలీబాల్ కిట్లను బూర్గంపహాడ్ ఎస్ఐ రాజ్‌కుమార్, అదనపు ఎస్ఐ నాగభిక్షం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు.

## పట్టణ ఓబిసి సెల్ అధ్యక్షుడిగా సూరంపూడి రాంప్రసాద్

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:




భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య పట్టణ ఓబీసీ సెల్ ప్రెసిడెంట్‌గా సూరంపూడి రాంప్రసాద్‌ని నియమిస్తూ బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ చింతిరేల రవికుమార్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగ సతీష్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదరి ప్రదీప్, వైస్ ప్రెసిడెంట్ శ్యామ్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు అనైతికం: తెల్లం వెంకట్రావు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



నైపుణ్యాభివృద్ధి సంస్థకు చెందిన నిధులు దుర్వినియోగం ఆరోపణలపై మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం అనైతికం అని బీఆర్ఎస్ భద్రాచలం అభ్యర్థి తెల్లం వెంకటరావు పేర్కొన్నారు. 73 ఏళ్ల వయసు ఉన్న చంద్రబాబును విచారణ నిమిత్తం 40 రోజులుగా జైలులో ఉంచడం అనేది చాలా బాధాకరమని, అదే విధంగా ఆయనను కలిసేందుకు లీగల్ ములక్కాత్ తగ్గించటం అన్యాయమని వెంకటరావు పేర్కొన్నారు. విచారణ వేగవంతం చేసి చంద్రబాబు నాయుడుకి బెయిల్ మంజూరు చేయాలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భద్రాచలం అభివృద్ధికి అనేక నిధులు మంజూరు చేసి, భద్రాచలం అనేక రకాలుగా అభివృద్ధి చేసిందని, దాని మూలంగానే ఈరోజు వరదల సమయంలో భద్రాచలం ప్రజలు ఇబ్బంది లేకుండా ఉన్నారని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యం వయసుని దృష్టిలో పెట్టుకొని బెయిల్ మంజూరు చేయాలని కోరారు.

## ధనలక్ష్మి అలంకారంలో మహాలక్ష్మిఅమ్మవారు

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :
శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సమీపంలో ఉన్న బ్రాహ్మణవీధిలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి అమ్మవారి మండపంలో అమ్మవారు బుధవారం ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి మండప కమిటీ ఏర్పాటు చేసిన మండప డెకరేషన్, అమ్మవారిని కూర్చోబెట్టడానికి ఏర్పాటు చేసిన ఉయ్యాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాగా అర్చకస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపంలో మహిళా భక్తులకు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఉత్సవకమిటీ సభ్యులుగా రామా, అశోక్, అరుణ్, రామకృష్ణ, అనిల్, దత్తు, సత్తి, లక్ష్మణ్, సాయి గణేష్, చరణ్ సాయి, చెన్నై చంటి, మణి తదితరులు వ్యవహరించారు.

# ప్రజలందరి సహకారంతో మధిర అసెంబ్లీపై గులాబీ జెండా ఎగరేస్తాం

## రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే: కమల్‌రాజు

*ఎర్రుపాలెం,అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

నియోజకవర్గ ప్రజలందరి సహకారంతో మధిర అసెంబ్లీపై గులాబీ జెండా ఎగరేస్తామని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు బుధవారం పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండలం గుంటుపల్లి, గోపవరం గ్రామంలో జరిగిన మండల స్థాయి బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులు సమావేశంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మీటో ఒకడిగా నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. తద్వారా మన భవిష్యత్తును మనమే మార్చుకుందామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి అందించిన సంక్షేమ పథకాలు యావత్ భారతదేశానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. అందుకే బీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందని, ఈ ఎన్నికలలో మరోసారి కేసీఆర్ పట్టం కట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని అందులో మనం భాగస్వామ్యం అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో







మాత్రమే మధిర నియోజకవర్గ ప్రజలు గుర్తొచ్చే నాయకులకు ఓటు హక్కుతో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. బూత్ స్థాయి కన్వీనర్లు, పార్టీ శ్రేణులు ప్రతి గడపకు వెళ్ళి బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను చెప్పి అలానే భవిష్యత్తులో అందించనున్న సంక్షేమ పథకాల గురించి వివరించి ఓటు అడగాలని ఆయన సూచించారు. మీ అందరి సహకారంతో జడ్పీ చైర్మన్‌గా మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని ఈ ఎన్నికలలో తనను గెలిపించి శాసన సభ్యునిగా అవకాశం కల్పిస్తే నియోజకర్గాన్ని మరీంత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తల కుటుంబాలకు అన్ని విదాలా అండగా ఉంటామని తెలిపారు. ఈ సమావేశానికి ముందుగా గుంటుపల్లి, గోపవరం గ్రామంలో జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ మాజీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు, టీఆర్ఎస్ జిల్లా నాయకులు చావా రామకృష్ణ, ఎంపీపీ శిరీష, జడ్పీటీసీ శీలం కవిత, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎంపీ సాంబశివరావు, వైసీపీ షోరూం రామకోటయ్య, యువజన అధ్యక్షులు కొండిపాటి సాంబశివరావు, రైసా మండల అద్యక్షులు బాల రాఘవరెడ్డి, ఎంపీటీసీలు సంక్రాంతి కృష్ణారావు, సగృతి కిషోర్, షేక్ మౌలాలి, సర్పంచులు పురుషోత్తం, రాజు, మొగిలి అప్పారావు, ఎర్రమల భాస్కర్‌రెడ్డి, కుడుముల మధుసూదన్‌రెడ్డి, మొల్పురి శ్రీనివాసరావు, బెజ్జం నాగమల్లేశ్వరరావు, భాస్కర్, కృష్ణ, కలపాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఆయనకు పార్టీ శ్రేణులు, గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు.




## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న లింగాల కమల్‌రాజు



*బోనకల్,అక్టోబర్ 18, ప్రభాతవార్త*

బోనకల్ మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామంలో రెడ్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం జరుగుతున్న బతుకమ్మ ఉత్స వాల్లో బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా కమల్‌రాజు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంనపదాయాలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా



జరుపుకోవాలన్నారు. పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలతో కోలాటం ఆడారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, లక్ష్మీపురం కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రరావు, మండల రైతు కన్వీనర్ వేమూరు ప్రసాదరావు, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల బాబు, ఎంపిటిసి సభ్యులు గున్నలగడ్డ సునీత, కల్యాణపు బుచ్చయ్య, వల్లకొండ సురేష్, తమ్మారపు లక్ష్మణరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకుల పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

*కొండమల్లేపల్లి 18 ప్రభాతవార్త*

కొండమల్లేపల్లి మండల పరిధిలోని మేఘ్యానాయక్ తండా, ఆంబోతు తండాలలో ఇంటింటి ప్రచార కార్యక్రమం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్, కొండమల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముడావత్ మంగ్యనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ వేమన్‌రెడ్డి, వైస్ ఎంపిపి కసార్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు రామవత్ జగన్ నాయక్, ఎంపిటిసి రాణి రాజు నాయక్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పభుత్వం ఏర్పడిన వెంటనే 500 రూపాయలకు గ్యాస్, మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయలు, వృద్ధులకు 4 వేల రూపాయల పింఛన్, రైతు బంధు కింద ఎకరానికి 15 వేల రూపాయలు, ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ పథకాలను అమలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగ్య నాయక్, సురేష్, ఖదీర్, సేవా నాయక్, రమేష్ నాయక్, కార్తిక్, శివ, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## అల్లర్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

*మునగాల, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*

ఎన్నికల నిర్వహణ, భద్రత చర్యలు పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే బుధవారం మునగాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రణాళికను, ఎన్ఫోర్స్మెంట్ పనులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల కలకోవ, నారాయణపురం, జగన్నాదపురం, నర్సింహులగూడెం, నేలమర్రి గ్రామాల చరిత్రను పరిశీలించారు. మండల పరిధిలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా మానిటరింగ్ చేయాలని, సమస్యలను సృష్టించే వారిని ఎన్నికల నియామళి ప్రకారం ముందస్తు బైండోవర్ చేయాలని, గ్రామాల్లో శాంతియుత వాతావరణం ఉండేలా యువతకు, పౌరులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామాల్లో నిత్యం పర్యటిస్తూ పరిస్థితులు అదుపులో ఉంచాలని అన్నారు. ఎవరైనా అల్లర్లు సృష్టించినా, గొడవలు ప్రేరేపించినా ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట డీఎస్పీ ప్రకాష్, సీఐ వీర రాఘవులు, ఎస్ఐ లోకేష్, సిబ్బంది ఉన్నారు.

## విధులకు అటంకం కలిగించిన జడ్‌పిటిసి భర్తకు జరిమానా

*మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 18 ప్రభాతవార్త*

డ్యూటిలో ఉన్న పోలీస్ అధికారి విధులకు అటంకం కలిగించి, నెట్టేసి పారిపోయిన దామరచర్ల జడ్‌పిటిసి భర్త అంగోతు హాతిరామ్‌కు 5వేల జరిమానా విధిస్తూ జూనియర్ ఫస్ట్‌క్లాస్ మున్సిఫ్ కోర్టు ఒకటవ అదనపు జడ్జి బి.ఎస్.నాగసుమబాల తీర్పు వెలువరించారు. 2017లో ఓ కేసు నిమిత్తం రీకాల్‌కు హాజరైన హాతిరామ్ అప్పటి జడ్జి రీకాల్ డిస్మస్ చేస్తూ కస్టడికి తరలించాలంటూ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లును అదేశించగా తీసుకవెళ్లే క్రమంలో సదరు హాతిరామ్ వెంకటేశ్వర్లును నెట్టివేసి కోర్టు నుండి పారిపోవడంతో కానిస్టేబుల్ ఫిర్యాదు చేశారు.నేరం రుజువు కావ డంతో హాతిరామ్‌కు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

## తనిఖీలలో నగదు సీజ్

*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 18, ప్రభాతవార్త*

ఎన్నికల కోడ్ అమలులో భాగంగా మండల పరిధిలోని బూర్గుడెం చెక్‌పోస్టులో బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎటువంటి ఆధారాలు లేకుండా వెంట తీసుకువెళుతున్న నగదును ఎస్సై షాహిన సీజ్‌చేశారు. ఈ సందర భంగా ఆమె తెలియజేసిన వివరాల ప్రకారం తిరువూరు నుండి కొత్తగూడెం వైపు వెళుతున్నకారును తనిఖీ చేయగా 90 వేల రూపాయల నగదుకు ఎటువంటి ఆధారాలు చూపక పోవటంతో సీజ్ చేయటంజరిగిందన్నారు. 50 వేలకు మించి ఎక్కువ నగదును తీసుకు వెళ్ళాలంటే తప్పని సరిగా సరైన ఆధారాలు చూపాలని ఆమె తెలియజేశారు.

## విజిల్ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

*మునుగోడు అక్టోబర్ 18 ప్రభాతవార్త*

సి విజిల్ ద్వారా అందిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అధికారులకు సూచించారు. బుధవారం మునుగోడులో మాట్లాడుతూ ప్రతి బూత్ లెవల్ అధికారి వారి పరిధిలో కనీసం 50మంది యువతను ఎంపిక చేసి సి విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేలా చూడాలని యాప్‌పై అవగాహన కల్పించాలన్నారు. సి విజిల్ యాప్ దా వ్వరా చేసిన ఫిర్యాదుదారు వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. అధికారులు సి విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎంత మంది ఓటర్లుగా నమోదైంది, ఎంత మంది ఓటర్లు షిఫ్ట్ అయింది, డూప్లికేట్ ఓటర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నివేదిక ప్రకారం పోలింగ్ కేంద్ర పరిధిలో ఎంత మంది కొత్త కోడళ్లు వచ్చింది. వారి ఓటు, వారి తల్లిగారి గ్రామంలో ఉందా లేదా, అత్తవారి గ్రామానికి మారిందా చూడాలన్నారు. ఆబ్‌సెంట్, షిఫ్టెడ్, డూప్లికేట్ ఓటర్ల జాబితా తయారు చేయాలన్నారు. దరఖాస్తులకు ఎపిక్ కార్డులు ఓటర్లకు చేరినట్లు ,ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని, ప్రచార సంబంధిత హోర్డింగ్‌లు, పోస్టర్లు, గోడరాతలు తొలగించాలని ఆయన అన్నారు. ఓటు చేయలేని వారు, నడవలేని స్థితిలో ఉన్నవారు తమ ఇంటి నుంచే వినియోగించుకునేలా కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కలి ్పంచిందని అందుకు ఎన్నికల సిబ ్బందికి 12 డి ఫారం ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో దామోదర్‌రావు, తహసిల్దార్ నరేందర్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పుడు ప్రకటనలు పోస్టులు చేస్తే కఠిన చర్యలు

*నేరేడుగుమ్మ 18 ప్రభాతవార్త*

ఎన్నికలు సమీపిస్తున్న వేళ సోషల్ మీడియా, వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్‌లో పలు సామాజిక మాధ్యమాల ద్వారా వివిధ పార్టీలకు చెందిన వ్యక్తుల గురించి గానీ, పార్టీల గురించి గాని వ్యక్తిగతంగా రెచ్చగొట్టే విధంగా ఒకరిని కించపరిచే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిండి సిఐ సురేష్ హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందు వల్ల కోడ్ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు.

## సుగుణమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మల్లు నందిని విక్రమార్క



*బోనకల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

బోనకల్ మండలంలోని కలకోట సర్పంచ్ యంగళ దయామణి అత్తగారు యంగళ సుగుణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసన సభ పక్షనేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ మల్లు నందిని విక్రమార్క బుధవారం యంగల సుగుణమ్మ కుమారుడు అమరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కలకోట సహకార సంఘం చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, బోనకల్ మండల ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు ప్రేమ్‌కుమార్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి యామాల రవికుమార్, ఎసింసి చైర్మన్ తోటపల్లి రత్నాకర్, ఆదిబాల శౌరి, తోటపల్లి దావీదు, యంగల యాకోబు, చెవుల దామోదర్‌రావు, బాలయ్య తదితరులు నివాళ్లర్పించారు.




## జూనియర్ కాలేజీలో బతుకమ్మ సంబురాలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:



ప్రభుత్వ జూనియర్ కాలేజీ కొత్తగూడెంలో బుధవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఆనందోత్సాహాలతో, నృత్య ప్రదర్శనలతో ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కత్తి రమేష్, మహిళా అధ్యాపకులు హసీనా, మేరీ, రామలక్ష్మి, జ్యోతిఝాన్సీ, అనీత, కనకవల్లి, జాస్తి రమేష్, బండి వెంకటేశ్వరరావు, నరసింహారావు, చైతన్య, కే.శ్రీనివాస్, బండి లక్ష్మణ్, శంకర్, సముద్రాల శ్రీనివాస్, శ్రీరాములు, సునీల్, సుశీల్, లక్ష్మయ్య, సంతోష్, కిరణ్, రాజు, అప్పారావు, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు నట్టల నివారణ మందులు

జూలూరుపాడు, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:


పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో జూలూరుపాడు మండలం సూరారం గోపాల మిత్ర కేంద్రంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ బద్దులాల్ 34 గర్భకోశ వ్యాధిగ్రసనత పశువులకు, వైద్య సేవలు అందించారు. 18 లేగ దూడలకు నట్టల నివారణ మందులు అందించారు. శిబిరంను పశుగణాభివృద్ధి సంస్థ ఖమ్మం జిల్లా కార్యనిర్వాహణాధికారి డాక్టర్ కే.కిషోర్ సందర్శించి కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగదూడలను పరిశీలించారు. పాడి రైతులకు కృత్రిమ గర్భధారణపై లింగ నిర్ధారిత వీర్యం ద్వారా ఆడదూడలు పుట్టుట గురించి అవగాహన కల్పించారు. గోపాలమిత్ర సూపర్‌వైజర్ సాయి ప్రకాష్, గోపాలమిత్రలు రజనీబాబు, కుమార్, రవిలు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో
## ఘనంగా బతుకమ్మ సంబురాలు

పాల్వంచ, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:



పాల్వంచలోని కేటీపీఎస్ 5,6,7 దశల కర్మాగారాల ఆవరణలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళా ఉద్యోగులు, అధికారులు అందరూ ఒక చోటకు చేరి రెండు కర్మాగారాల్లో వేరువేరుగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించుకున్నారు. కేటీపీఎస్ ఏడో దశ కర్మాగారంలో, 5,6 దశలకు వెళ్లే ప్రధాన ద్వారం వద్ద డీజే పాటలకు మహిళా ఉద్యోగులు పాల్గొని బతుకమ్మ ఆడిపాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ సీఈలు ప్రభాకర్‌రావు, వెంకటేశ్వరరావు, ఎస్ఈలు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఘనంగా బతుకమ్మ సంబురాలు

కొత్తగూడెం, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బుధవారం సింగరేణి హెడ్డాఫీస్‌లో వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళా ఉద్యోగులు, అధికారిణీలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను పేర్చి సంబురాలు జరుపుకున్నారు. డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణరావు పాల్గొని పండుగ విశిష్టతను వివరించారుర. సీఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు అన్ని ఏరియాల్లో వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. జీఎం పర్సనల్‌లు కే.బసవయ్య, కవితా నాయుడు, సీఎంవో సుజాత, ఏజీఎం పర్సనల్ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ఎన్నికల మ్యానిఫెస్టోలో రజక వృత్తిదారుల సమస్యలు చేర్చాలి

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల ఎన్నికల మ్యానిఫెస్టోలో రజక వృతిక్తదారుల సమస్యలు చేర్చాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముదిగూడ రాంబాబు, చిటికెన ముసలయ్యలు అన్నారు. రజక వృత్తిదారులకు సామాజిక భద్రతకై రక్షణ చట్టం, రజక ఫెడరేషన్‌కు ప్రతీ ఏటా రూ.500 కోట్లు, పాలకవర్గం ఏర్పాటు చేయాలని అన్నారు. 50 ఏండ్లు నిండిన రజక వృత్తిదారులకు వృద్ధాప్య పెన్షన్, మోడ్రన్ దోబీ ఘాట్‌లు, స్థలాలు, సోలార్ పవర్ ఏర్పాటు, లాండ్రీ వర్కర్లకు మోపైడ్ వాహనాలు ఇవ్వాలన్నారు. ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలన్నారు.

## రైల్వే బ్రిడ్జి పై నుంచి పడి వ్యక్తి మృతి

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:



టెలీఫోన్ కేబుల్ చోరీ చేస్తున్న సమయంలో ప్రమాదశాత్తు కాలుజారి రైల్వే బ్రిడ్జి నుంచి కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం లోతువాగు సమీపంలో చోటు చేసుకుంది. స్థానికుడుగాదె నాగరాజు (40) బుధవారం తెల్లవారు జామున 3 నుంచి 4 గంటల సమయంలో రైల్వే బ్రిడ్జిపై ఉన్న టెలీఫోన్ కేబుల్‌ను కట్ చేసి దొంగిలించబోయే క్రమంలో ప్ర వ వా ద్

శాతునత జారిపడటంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రైల్వే డోర్నకల్ ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆర్‌పీఎఫ్ ఎస్సై సాయి, సిబ్బంది అశోక్, శైలేష్‌లు మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి వారి బందువులకు అప్పగించారు.



## ఈ నెల 21న కార్మికులకు లాభాల బోనస్ చెల్లింపు

కొత్తగూడెం, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:

సింగరేణి అడ్వాన్స్, లాభాల వాటా చెల్లింపునకు ఎన్నికల సంఘం గ్రీన్ స్నిగల్ ఇచ్చిందని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ తెలిపారు. టీబీజీకేఎస్ అధినాయకత్వం కృషి ఫలించిందని, ఉద్యోగులకు రావాల్సిన లాభాల వాటా, పండుగ అడ్వాన్స్‌ను చెల్లించేందుకు యాజమాన్యం, ఎన్నికల కమీషన్‌తో రెండు రోజులుగా చర్చలు జరిపి 21వ తేదీన చెల్లించేందుకు ఒప్పించారన్నారు. ఇందుకు సహకరించిన టీబీజీకేఎస్ అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. టీబీజీకేఎస్ ప్రయత్నం కారణంగా అన్ని అడ్డంకులను అధిగమించి కార్మికులకు లాభాల వాటా, దసరా అడ్వాన్స్‌ను ఈనెల 21వ తేదీన చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించిందని 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ తెలిపారు. ఇందుకు తీవ్రంగా కృషి చేసిన టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, అధ్యక్షుడు వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగెర్ల మల్లయ్యలకు ధన్యవాదాలు తెలిపారు.

## బిఆర్ఎస్ పేరుమార్పుతోనే ప్రజా విశ్వాసం కోల్పోయింది

### కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామనాథం

పినపాక, అక్టోబర్ 18, ప్రభాతవార్త



టిఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీగా పేరుమార్చుకున్నపుడే రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రామనాథం అన్నారు. మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడతూ బిఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బిఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టో కేవలం కాంగ్రెస్ మేనిపెస్టోను కాపీ కొట్టినట్టుగా ఉందన్నారు. నిరుద్యోగుల గురించి బిఆర్ఎస్ మేనిపెస్టోలో లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్ రెడ్డి ప్రకటించినట్టు రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి మెగా డిఎస్‌సి సైతం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## మాయమాటలు చెపుతున్న కాంగ్రెస్‌ను నమ్మకండి

### ఆత్మకమిటీ చైర్మన్ భద్రయ్య

పినపాక, అక్టోబర్ 18, ప్రభాతవార్త



ఓట్ల కోసం మాయ మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ప్రజలు కష్టాల పాలు అవుతారని ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలో జానంపేటలో గడపగడపకు బిఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలపై కరపత్రాలను, గోడ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జానంపేట సర్పంచ్ బాడిస మహేష్, సొసైటీ డైరెక్టర్ కామేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్యసేవలు అందించడంలో పాలకులు విఫలం

**- ఉల్వనూరులో 24 గంటల వైద్య సేవలు అందించాలి**

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్**



పాల్వంచ, అక్టోబర్ 18 - ప్రభాతవార్త: గ్రామీన ప్రాంతాల్లో నివసించే ప్రజలకు వైద్య సేవలు అందించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ విమర్శించారు. మన కొత్తగూడెం- మన కామేష్ కార్యక్రమంలో భాగంగా బుధశారం లక్ష్మీదేవిపల్లి, చింతగుప్ప, మందెరికలపాడు, కారెగట్టు, సారెకల్లు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. లక్షకు పైగా జనాభా కలిగిన పాల్వంచ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు కనీసం అంబులెన్స్ లేకపోవడం బాధాకరమని, మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు విషసర్పాలు కాటువేసిన అత్యవసరంగా వైద్యం అవసంర వచ్చినా సాయంత్రం 4 దాటితే వైద్యులు అందుబాటులో ఉండటం లేదని, విష జ్వరాలు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఉల్వనూరు పీహెచ్‌సీని 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటబోయిన వసుంధర, ప్రవీణ్, కేతిని కుమారి, రాజేశ్వరి, వెంకన్న, ఏడెల్లి మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు తనిఖీల్లో నగదు స్వాధీనం

ములకలపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో పోలీసులు ముమ్మరంగా తనిఖీ చేపడుతుండగా బుధవారం ములకలపల్లి మండలం కంపగూడెం క్రాస్‌రోడ్డు వద్ద ఓ వ్యక్తి నుంచి రూ.66,300లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సాయికిషోర్‌రెడ్డి తెలిపారు. ఆ వ్యక్తి నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు, అనుమతులు, పత్రాలు లేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకుని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందానికి అందించినట్లు తెలిపారు. అక్రమంగా మద్యం, నగదు తరలించే వాహనాలపై నిఘా ఉంచి తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రియదర్శినిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:



స్థానిక ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబు తెలిపారు. తొలుత బతుకమ్మలతో పాటు కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు ప్రదర్శన చేసి ఆటపాటలతో సందడి చేశారు. వన్‌టౌన్ ఎస్సై రమాదేవి పాల్గొని విద్యార్థినులతో బతుకమ్మ ఆడారు. పండుగ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ నయీంపాషా, వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పీడీ కాసిమళ్ల రమేష్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.




## అప్పీల్ సంస్థ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు పంపిణీ

ములకలపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :



ములకలపల్లిలోని రైతువేదిక వద్ద అప్పీల్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, సింగరేణి ఇంజనీర్ గోళ్ల రమేష్ నిరుపేదలైన పొగళ్లపల్లి, రాజుపేట కాలనీకి చెందిన మస్తాన్‌బీ, షేక్ సహనాజ్‌లకు రూ.16వేల విలువైన రెండు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. సింగరేణిలో ఓ అధికారి రూ.10వేలు వితరణ చేయగా, గోళ్ల రమేష్ రూ.6వేలు వితరణ చేసి వీటిని ఆ మహిళలకు అందించి స్వయం ఉపాధిలో భాగంగా సద్వినియోగం చేసుకుని కుటుంబాన్ని పోషించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెహరామణి, మాజీ జడ్పీటీసీ సున్నం బాబూరావు, శెనగపాటి సీతారాములు, మేకల వెంకన్న, గరిక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే మెచ్చా

చంద్రుగొండ, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:



జెడ్పీటీసీ వెంకటరెడ్డి నేడు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న నేపధ్యంలో ఏర్పాటు చేయనున్న సభాస్థలిని ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... జెడ్పీటీసీ వెంకటరెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఎంపీ నామా నాగేశ్వరరావు,రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావునేడు చంద్రుగొండ వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని బీఆర్ఎస్ శ్రేణులు విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో దారా యుగంధర్, వెంకటేశ్వరరావు, ఎస్‌డీ రసూల్, రామరాజు, ఉప్పతల ఏడుకొండలు, సూరా వెంకటేశ్వర్లు, సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, భూపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహనాలు తనిఖీలు

చంద్రుగొండ, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపద్యంలో పోలీసులు బుధవారం విస్తృతంగా వాహనాలు తనిఖీ చేశారు. ఆర్టీసీ బస్సులు మినహాయించి ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్సై మాచినేని రవి మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. ర్యాలీలు, సభలకు అనుమతి తీసుకున్నప్పటికీ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.




## మాలమహానాడు గౌతంపూర్ అధ్యక్షుడిగా బల్ల లక్ష్మణరావు

చుంచుపల్లి, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:



నియోజకవర్గంలోని చుంచుపల్లి మండలం గౌతంపూర్ పంచాయతీ మాలమహానాడు పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు పూల రవీందర్, గౌతంపూర్ మాలమహానాడు అధ్యక్షుడు బల్ల లక్ష్మణరావుకు నియామక పత్రం అందజేశారు. ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జ్వాల ఓదేలు, ముఖ్య కార్యదర్శిగా ఎర్ర లక్ష్మణ్, బోగ సంపత్, లెనిన్‌బాబు, ఆంతోటి నాగేశ్వరరావు, రాచూరి శంకర్, అమతరావు, బండారు ఏసుపాదంలను నియమించుకోవడం జరిగింది. ఈ యూత్ కమిటీ అధ్యక్షుడిగా మహేష్, రాకేష్, విద్యాసాగర్, విక్కీ, రాజలింగం, రమేష్, మొగిలి, ప్రసాదరావు, నాగయ్య, రాజ్‌కుమార్, విజయకుమార్, అబ్బులు, సత్యనారాయణ, జోషి, డానియేల్, కిరణ్, సంతోష్, శీలం, రమేష్, తంబ రమేష్, పిట్టల రాంచందర్, నరసింహారావు, ఉదయ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు.

## కొత్తగూడెం నుంచి పొంగులేటి ఖచ్చితంగా పోటీ చేయాలి

చుంచుపల్లి, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:



కొత్తగూడెం నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఖచ్చితంగా పోటీ చేయాలని నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారని టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు, ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, పిచ్చిరెడ్డి, గంగాధర్, ఖయూమ్‌లు పాల్గొని మాట్లాడారు. బంజర్ మెజార్టీతో గెలిపించి అధిష్టానానికి బహుమతి ఇస్తామని, నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకే కాంగ్రెస్ పార్టీ నిర్ణయం ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమావేశంలో ఫోన్ సంభాషణలో నాయకులకు, కార్యకర్తలకు అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. విద్యానగర్‌కాలనీలో పొంగులేటి క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేశారు.

## ఎన్నికల నియమావళిపై ఓటర్లకు అవగాహన

ములకలపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :



అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో ఎన్నికల నియమావళిపై ఎస్సై సాయి కిషోర్‌రెడ్డి ములకలపల్లి మండలం పూసుగూడెం పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు ఎన్నికల కోడ్‌ను ఉల్లఘించకుండా నిబంధనలు పాటించాలని, గొడవలకు దిగరాదని, పార్టీ నాయకులు సైతం పోలీసులకు సహకరించాలని సూచించారు. ప్రజలతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ నిజంగా ఆదేశించారా ?

**ఆయిల్‌ఫెడ్ మట్టితోలకాల్లో**

**వింత ఫ్లెక్సీలు**

**మైనింగ్ అనుమతులు**

**లేకుండానే తవ్వకాలు**

**రిస్కంతా కాంట్రాక్టర్లకేనా**

**మాకేం సంబంధం లేదంటున్న**

**సమాఖ్య**

**పబ్లిక్‌రంగ సంస్థలో ఇదేమి విధానం**




అశ్వారావుపేట-ప్రభాతవార్త

తెలంగాణా ఆయిల్‌ఫెడ్ నర్సరీ నిర్వహణకు ఎర్రమట్టి చాలా అవసరం అనేవిషయాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సీడ్‌లింగ్స్‌ని పలు స్థాయిలో పెంచడానికి ఈ మూలకమే ప్రధానమని కూడా తెలుసు. ఐతే మొక్కల కోసం ఈ మైనర్ మినరల్‌ని సేకరించడంలో.,స్థానిక నూనెగింజల సమాఖ్య అనుసరిస్తున్న విధానం మాత్రం నిబంధనలకు పాతర పెట్టేలా ఉండటం గమనార్హం. పెద్దఎత్తున మట్టిని సమీకరించేందుకు వీళ్ళు ప్రైవేటు వ్యక్తులు కొందరికి కాంట్రాక్టు ఇచ్చేసి చేతులు దులిపేసుకున్నారు. దీన్ని తప్పితీయడానికి తెలంగాణా సర్కార్ జారీ చేసిన ఉత్తర్వులకు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులకు రవాణా బాధ్యతలు అప్పగించారే తప్ప.,పబ్లిక్‌రంగ సంస్థ అయినా సరే.,ఎలాంటి అనుమతులు తీసుకోకుండా.,అసలు ఈ విషయంలో నిర్లక్ష్యంగా "మాకేం సంబంధం లేదు" అనడం విచిత్రంగా ఉన్నది. పైగా ఎవరైతే ప్రైవేటు కాంట్రాక్టర్లు తమ ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తున్నారో.,ఆ సందర్భంగా వారి వాహనాలకు తగిలించిన ఫ్లెక్సీ వివాదాస్పదంగా తయారయింది. "కలెక్టర్ ఆదేశాలమేరకు టిఎస్ ఆయిల్‌ఫెడ్‌కి మట్టిని తరలిస్తున్నాం" అంటూ తాటికాయంత అక్షరాలతో నిర్భీతిగా పనికానిచ్చేస్తున్నారు. ఇంతకీ ఇందులో విశేషమేమంటే కలెక్టర్ ఆదేశాల ఆధారాలేవీ కూడా ఇటు కాంట్రాక్టర్ వద్దగానీ, ఫెడరేషన్ అధికారుల చేతుల్లోగానీ, లేకపోవడం బాధ్యతారాహిత్యానికి పరాకాష్ఠ. సాక్షాత్తూ జిల్లా కలెక్టర్‌నే వాడేస్తున్నారంటే వీళ్ళ ధైర్యానికి మెచ్చుకోవాలి. మట్టి రవాణా చేయవద్దని గానీ, పామాయిల్ సీడ్‌లింగ్స్ పెంపకాన్ని ఆపేయమని గానీ చెప్పడం మా ఉద్దేశ్యం కాదు. అది నిరంతర ప్రక్రియ. కానీ మనకంటూ కొన్ని నియమనిబంధనలు రూపొందించుకుని తదనుగుణంగా నడుచుకుంటున్నాం కదా. ప్రభుత్వం దీనికోసం మార్గదర్శకాలను రూపొందించింది కదా. మరి వాటిని తుంగలో తొక్కేద్దామా ? రూల్స్‌ని పక్కనపారేసి మన పబ్బం గడిపేసుకుందామా ? కుదరదు కదా. పబ్లిక్ సెక్టార్ అనుసరించాల్సిన విధానాలివేనా ? దీనిపై కొన్ని విషయాలను ఈ సందర్భంగా విశ్లేషించుకుందాం.

### మట్టి తవ్వకాలకు మైనింగ్ అనుమతి కావాలి :

తెలంగాణా మైనర్ మినరల్ రూల్స్-1966 కి 2017 లో ప్రస్తుత కెసిఆర్ సర్కార్ అనేక సవరణలు చేసింది. పర్యావరణ ఉపద్రవాల నియంత్రణకోసం అనేక విధివిధానాలను తయారుచేసి జిఓఎంఎస్ నెంబర్:48/తేదీ:26.07.2027 ని జారీ చేయడం జరిగింది. 31 రకాల మేజర్ మినరల్స్‌తో పాటుగా గ్రావెల్, ఆర్డినరీ ఎర్త్, రెహమట్టి, మొర్రం, పెబ్బుల్స్, జిప్సం, వంటి మైనర్ మినరల్స్ సేకరణకు ఈ చట్టంలో అనేక నిబంధనలు విధించారు. మనం ఇప్పుడు ఎర్రమట్టి గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నాం కాబట్టి, అత్యవసర పరిస్థితుల్లో మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ హోదాకు తగ్గని అధికారి నుంచి ఇందుకు క్వారీ అనుమతి తీసుకోవాలి. ఈ అనుమతులకు కూడా చాలా షరతులు పెట్టారు. అవన్నీ జిఓ లోకి వెళ్ళి చదివితే తెలుస్తుంది. ఇంతకీ స్థూలంగా చెప్పేదేమంటే, అడ్డగోలుగా ఎర్రమట్టిని తవ్వేయడం కుదరదు. అది పబ్లిక్ సెక్టారైనా, ప్రైవేటు వ్యవహారమైనా సరే. కానీ ఇక్కడ జరుగుతున్నదేమిటి ? సాక్షత్తూ జిల్లా కలెక్టర్ అదేశాలున్నాయంటూ ఫ్లెక్సీలు తగిలించుకుని రవాణా సాగించడం. తీరా ఆ ఆర్డర్ కాపీ ఎక్కడుందని అడిగితే తెల్లమొహం వేయడం ఇదేమైనా పద్ధతిగా ఉన్నదా అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. అంతా సవ్యంగా సాగినంత వరకూ ఫర్వాలేదు. ఏదైనా విఘ్నాలొచ్చి ఆ ట్రాక్టర్లను సీజ్ చేయాల్సిన పరిస్థితే వస్తే వాళ్ళకి భరోసా ఎవరిస్తారు. ట్రాక్టర్లు-జెసిబిల యజమానులు లక్షల రూపాయల ఫైనాన్స్‌లు తెచ్చి జీవనాన్ని సాగిస్తున్నారు. వాళ్ళకి రోజూ ఏదో ఒక పని ఉంటేనే తప్ప, నెలవారీ కిస్తీలు చెల్లించుకునే వెసులుబాటు ఉండటంలేదు. అందువల్ల అటు వారి వైపునుంచి కూడా తప్పకుండా ఆలోచించాలి. వాళ్ళ ఉపాధికి భంగం కలుగకూడదు. అలా అని ఫెడరేషన్ వారు నిబంధనల ఉల్లంఘనా చేయకూడదు.

### సమాఖ్య ఆలోచించాలి :

తెలంగాణా ఆయిల్‌ఫెడ్ ఈ విషయంలో ఒక శాశ్వత పరిష్కారాన్ని ఆలోచించాలి. కోటాను కోట్లు ఖర్చుచేసి విస్తరణ కార్యక్రమాలను ప్రకటిస్తున్న పెద్దలు.,ఈ ఎర్రమట్టి అంశంలో ఖచ్చితమైన విధానాన్ని రూపొందించుకోవాలి. ఇది ప్రజలందరి సమిష్టి ప్రయోజనాలు కాబట్టి, ఆయిల్‌పాం విస్తరణ అనేది అనివార్యం అయినందున, మైనింగ్ శాఖతో సమన్వయపరచుకుంటూ రాజమార్గంలో అనుమతులు తీసుకుని ముందుకు సాగితే ఆ సంస్థకు గౌరవంగా ఉంటుంది. అంతేగానీ ఇలా చీకటి దారుల్లో మైనర్ మినరల్ సమీకరించుకోవడం పద్ధతికాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంతే కాదు ఈ జిఓ ఎంఎస్ నెంబర్: 46 లో రూల్స్‌ని అతిక్రమించిన వారిపై చర్యలను కూడా ప్రొవిజన్ చేసినందున, ఇలాంటి చిక్కుల్లో పడే ప్రమాదం కూడా ఫెడరేషన్‌కి పొంచి ఉన్నదనే విషయాన్ని గమనించాలి.

### కలెక్టర్ అనుమతి లేదు : డివిజినల్ మేనేజర్ బాలకృష్ణ

దీనిపై స్థానిక ఆయిల్‌ఫెడ్ డివిజినల్ మేనేజర్ ఆకుల.బాలకృష్ణ వద్ద ప్రస్తావించగా, ఎర్రమట్టి తవ్వకాలకోసం జిల్లాకలెక్టర్ ఆదేశాలున్నాయనేది నిజం కాదని అంగీకరించారు. తమవద్ద దీనికి సంబంధించి ఏవిధమైన ఉత్తర్వులు లేవన్నారు. మరి ఫ్లెక్సీ సంగతేంటని అడగ్గా.,మేము ఏవిధమైన అనుమతులను తెచ్చి ఇవ్వబోమని, కాంట్రాక్టరే అన్ని బాధలూ పడాలని ఆయన స్పష్టం చేశారు.

# పార్టీ కుటుంబం లాంటిది... విబేధాలుంటే సర్దుకుంటాం..

**- జెడ్పీటీసీ వెంకటరెడ్డితో అన్నదమ్ముల బంధం**

**- గడిచిన ఎన్నికల్లో నా గెలుపు కృషి చేసిన రెడ్డి**

**- ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు**

చంద్రుగొండ, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:



పార్టీ కుటుంబం లాంటిదని... నాయకుల మధ్య విబేధాలుంటే సర్దుకుంటామని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి ఇంటికి బుధవారం వచ్చిన ఆయన రెడ్డిని సాదారంగా బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరురల సమావేశంలో మాట్లాడుతూ... జెడ్పీటీసీ వెంకటరెడ్డితో నాకు మధ్య అన్నదమ్ముల సంబంధం ఉందన్నారు. గడిచిన ఎన్నికల్లో పొత్తులో భాగంగా రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ నా గెలుపునకు కృషి చేశారన్నారు. ఈ సారి ప్రత్యక్షంగానే నా గెలుపునకు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో కొంతమంది అసంతృప్తిగా ఉన్న మాట వాస్తవమేనని, అయితే ఎన్నికల నాటికి అందరినీ కలుపుకొని పోతామన్నారు. సీఎం కేసీఆర్ చేసిన అబివృద్ధి, సంక్షేమ పథకాలే గెలుపునకు శ్రీరామరక్ష అని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సమస్యలను పరిష్కరించిన ఘనత బీఆర్‌ఎస్‌దేనన్నారు.



## ముమ్మరంగా పోలీసు తనిఖీలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 18 :

మణుగూరు మండల కేంద్రంలో పోలీసులు ఎన్నికల కోడ్ నేపధ్యంలో ముమ్మరంగా పోలీసు తనిఖీలు నిర్వహిస్తున్నారు. మండలంలోని ప్రధాన రహదారితోపాటు మణుగూరు పట్టణంలోని ప్రధాన కూడలల్లో బుధ వారం విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహిస్తూ మణుగూరుకు వచ్చివెళ్లే వాహనాలను నిలిపివేసి ధృవీకరణ పత్రాలు పరిశీలించిన తర్వాత పంపారు. మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు పర్య వేక్షణంలో సీఐ ఏ. రమాకాంత్, ఎస్. శ్రీను, రాజేష్‌ల ఆధ్వర్యంలో తని ఖీలు చేప ట్టారు. ఈ ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం, ఆయుధ సామాగ్రి తరలించడం నేరమని, నగదు రూ.50వేల కంటే ఎక్కువ ఉంటే ఆధా రాలు తప్పని సరిగా చూపాలని లేని పక్షంలో సీజ్ చేస్తామని వారు తెలిపారు.

## క్రీడాకారులను పోలీస్‌శాఖ ఎల్లప్పుడు ప్రోత్సహిస్తుంది : ఎస్పీ

కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:



క్రీడాకారులను పోలీస్‌శాఖ ఎల్లప్పుడు ప్రోత్సహిస్తుందని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి నవంబర్ 9వ తేదీ వరకు గోవాలో జరగనున్న జాతీయ స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లాకు చెందిన రెజ్లింగ్ క్రీడాకారుడు వెంకటప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎస్పి అతన్ని ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, రిజర్వు పోలీస్ ఇన్‌స్పెక్టర్లు సుధాకర్,బి. రవి, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ నుంచి కాశీహుస్సేన్‌లు పాల్గొన్నారు.

## కోడ్ పేరుతో పండుగ సంతోషానికి దూరం చేస్తారా.?

**- వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:



ఎన్నికల కోడ్ పేరుతో సింగరేణి కార్మిక కుటుంబాలకు పండుగల సంతోషానికి దూరం చేయడం దుర్మార్గమైందని, కార్మికుల కష్టార్జితం చెల్లింపు విషయంలో ముడిపెట్టడమేంటని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్యలు అన్నారు. స్థానిక శేషగిరి భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. లాభాల వాటా చెల్లింపు విషయంలో కలుగుతున్న సాంకేతిక ఇబ్బందులపై కేసీఆర్, టీబీజీకేఎస్, యాజమాన్యం స్పందించకపోవడం వెనుక ఆంతర్యమేమిటని ఎన్నికల ఖర్చులకు బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి కార్మికుల కష్టార్జితాన్ని దోచిపెట్టారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. ఈ నెల 20న హెడ్డాఫీస్ ఎదుట ఆందోళన, 21న టోకెన్ సమ్మె ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో వీరస్వామి, వంగా వెంకట్, కిష్టఫర్, చంద్రయ్యలు పాల్గొన్నారు.

# ప్రవళిక ఆత్మహత్యను తప్పుదోవ పట్టిస్తున్న పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం

**-పీవైఎల్ రాష్ట్ర నాయకులు మందా సురేష్, జక్కుల భరత్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

తొమ్మిదిన్నర ఏళ్ల బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల రెండు లక్షల కాలిగా ఉన్న పోస్టులు బర్తి చేయక పోగ కాలయాపన పేరుతో అరకొర నోటిఫికేషన్లు విడుదల చేసి వాటిని పటిష్టంగా నిర్వహించకపోగ లీకుల బ్రేక్‌ల పేరుతో నిరుద్యోగుల జీవితాలను ఆత్మహత్యలకు ఉసిగొల్పి, హత్యలు చేస్తుందని, ఆ వెలుగులో గ్రూప్ 2, డీఎస్సీ నోటిఫికేషన్ రద్దు వాయిదాతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్న ప్రవళికను ఏ కాంపిటేటివ్ పరీక్షలకు అప్లై చేయలేదని, ప్రేమ విఫలం హత్యగా చిత్రీకరించి పోలీసులు, ఐటీ మినిస్టర్ హోదాలో పని చేసిన కేటీఆర్‌లు తప్పుదోవ పట్టిస్తున్నారని పీవైఎల్ రాష్ట్ర నాయకులు మందా సురేష్, జక్కుల భారత్‌లు విమర్శించారు. జరగబోయే ఎన్నికల బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో విద్యారంగం, నిరుద్యోగుల అంశం ఊశే లేకపోవడం కేసీఆర్‌కు విద్య, ఉపాధి, నిరుద్యోగాలపై కపటప్రేమ బయటపడింది అని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో విద్య, వైద్యం, నిరుద్యోగంకు ఉన్నత స్థానం కల్పించాలని, ఖమ్మం జిల్లా కేంద్రంగా జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, బయ్యారం కేంద్రంగా ఉక్కు పరిశ్రమనీ ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం కేంద్రంగా మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, రానున్న ఎన్నికల్లో ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు నిలదీయాలని వారు పిలుపునిచ్చారు.






## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో

**టిఎన్‌జివోస్ కాలనీ ఆలయంలో సంబరాలు**

**పాల్గొన్న ఆలయ చైర్మన్ ఏలూరి శ్రీనివాసరావు**

ప్రభాతవార్త ఖమ్మం అక్టోబర్ 18 :

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టిఎన్‌జివోస్ ఇ కాలనీ) ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల దంపతుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 5వరోజు బతకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ నిలువెత్తు పేర్చిన బతుకమ్మ చుట్టూ పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు కోలాట నృత్యాలతో సందడి చేశారు. చిన్నారులు సైతం ఆటపాటలతో కోలాట బృందం బతుకమ్మను ప్రతి ఇంటి నుండి తీసుకువచ్చి దేవాలయ కమిటీ తరపున పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ ఏలూరి శ్రీనివాసరావు, పద్మజరాణి దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు కోలా రాంబాబు, రాయల మురళి, కల్లూరి శ్రీనివాస్, శేషయ్య, ముత్తయ్య, నాగేశ్వరరావు, బాలకృష్ణ, బాలాజీ వారి వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



## మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా ఎస్పీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

తెలంగాణ ఎన్నికల నేపధ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండల వ్యాప్తంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ బుధవారం విస్తృతంగా పర్యటించారు. బూర్గంపహాడ్ గ్రామ శివారు తెలంగాణ, ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన సమ్మక్క సారక్క గద్దెల వద్ద చెక్ పోస్ట్‌ని సందర్శించారు. అదే సమయంలో వాహన తనిఖీలు చేస్తున్న ఎస్ఐ రాజ్‌కుమార్‌ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు. వాహనదారులు నగదు ఎక్కువ మొత్తంలో తీసుకెళుతున్నట్లయితే సరైన ఆధారాలు చూపిస్తే నగదు వాపసిస్తామని అన్నారు. ఎన్నికల్లో నగదు, మద్యం పంచకుండా పటిష్టమైన చర్యలలో భాగంగా వాహన తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట సీఐ మండేపల్లి నాగరాజు, అదనపు ఎస్ఐ నాగ బిక్షం, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణదేవి అలంకారంలో అమ్మవారు



**-మహా అన్నదాన కార్యక్రమం**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలో ముస్తఫానగర్ నిమ్మతోట ఏరియాలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో బుధవారం శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. శ్రీ శోభకృత్ నామ సంవత్సర శ్రీదేవి శరన్నవారాత్రి ఉత్సవంలో భాగంగా 4వ రోజు అమ్మవారికి శ్రీ అన్నపూర్ణ దేవిగా అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన దాతలు దాచేపల్లి ధనలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్, దాచేపలనఇల శరత్ బాబు, రుక్మిణి దంపతుల ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమా నికి కార్పొరేటర్ మందడపు లక్ష్మి మనోహర్ హాజ



రై, మాట్లాడుతూ.. అన్నపూర్ అనగా పరమా త్మతో కూడి ఉన్న అమ్మ అని అర్ధం అని, అ న్నాన్ని ప్రసాదించే తల్లి అనగా పర మాత గాను ఇచేన్నుతల్లి అని, ఆమె తల్లి అయి తే పరమాత్మ తండ్రి అనేది విశేషార్థ అని, కాశీ లో పరమశివునికి కూడా బిక్షను వేసి ఆజ గజ్జ నకుని ఆకలిని తీర్చిన జగజ్జవని అన్నారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో గట్టి బందోబస్తు నిర్వహించాలి

**-ఛత్తీస్‌గఢ్ సరిహద్దున ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన భద్రాచలం ఏఎస్పీ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో దుమ్ముగూడెం మండలంలోని ఛత్తీస్ఘఢ్ సరిహద్దున ఉన్న పోలింగ్ కేంద్రాలు, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు వివాదాస్పద ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్‌ను ఆదేశించారు. దుమ్ముగూడెం మండలంలోని ఛత్తీస్ఘఢ్ సరిహద్దున ఉన్న పోలింగ్ కేంద్రాలను భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ .. వచ్చే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని, శాంతి భద్రతలు కాపాడడంలో చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. వివాదాస్పద ప్రాంతాలు, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో గస్తీని పెంచాలని ఆయన తెలిపారు. మండల పరిధిలోని పైడిగూడెం, గౌరవరం, కొత్తపల్లి, తూరుబాక, సీతానగరం తదితర పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు, పోలీస్ సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేయాలి

**- ఈ నెల 21న అన్ని నియోజకవర్గాలకు ఈవీఎంలు పంపిణీ**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల**

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:



ఈవీఎంలు భద్రపర్చడానికి సీసీ కెమేరాల పర్యవేక్షణతో అన్ని నియోజకవర్గాల్లో స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. స్ట్రాంగ్ రూములు ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పన, కమ్యూనికేషన్ ప్రణాళిక, వాహనాలు ఏర్పాటు, క్లెయిమ్స్, అభ్యంతరాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణ తదితర అంశాలపై కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి నోడల్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 20వ తేదీన ఈవీఎంలు మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి 21వ తేదీన అన్ని నియోజకవర్గాలకు ఈవీఎంలు పంపనున్నట్లు చెప్పారు. స్ట్రాంగ్ రూముల వదనద పోలీసులు బందోబస్తు, సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో సురక్షిత తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు, వీల్‌చైర్లు ఉండేలా చూడాలని అన్నారు. ఆర్‌వోలు, సెక్టార్ అధికారులు, ఏఈఆర్‌వోలు, పోలింగ్ కేంద్రాలను పరిశీలన చేసి కొరత ఉన్న చోట సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియకు అవసరమైన వాహనాలు కోసం ప్రతిపాదనలు అందజేయాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు రావడానికి వీలుగా స్థానికంగా వాహనాలు ఏర్పాటుకు కూడా ప్రతిపాదనలు అందజేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పోలింగన కేంద్రాలకు చేరుకోవడానికి అనువుగా రూట్ మ్యాపులు తయారు చేయాలని అన్నారు. ప్రతీ నియోజకవర్గంలో కమ్యూనికేషన్ ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. ఈ నెలాఖరు వరకు నూతన ఓటరు నమోదుకు వచ్చిన ధరఖాస్తులు విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని, తక్కువ పోలింగ్ జరిగిన ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. పరిశ్రమలు, విద్యాసంస్థల్లో విస్త్రత అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు నియోజకవర్గంలో నోడల్ అధికారిని నియమించాలని అన్నారు. అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టుల్లో సీసీ కెమేరాలు, వీడియో బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. 24 గంటలు పటిష్ట నిఘా కొనసాగాలని నగదు, మద్యం, విలువైన ఆభరణాలు, బహుమతులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్స్, స్టాటిస్టికల్ సర్వైలెన్స్ బృందాలు నిరంతర తనిఖీ చేపట్టాలన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో ఎన్నికల ప్రవర్తన నియమావళి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని అన్నారు. ఈ సమావేశంలో అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎంసీసీ నోడల్ అధికారి విద్యాలత, కమ్యూనికేషన్ ప్రణాళిక నోడల్ అధికారి మరియన్న పాల్గొన్నారు.




# అన్ని వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ

## -మాజీ ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 18 :**



అన్ని వర్గాలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని, అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలంలోని దమ్మక్కపేట గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించి హైదరాబాద్, వరంగల్, చెవేళ్ల ఎస్సీ, ఎస్టీ డికర్లరేషన్స్, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ కార్డ్స్‌ను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగారంలో హెల్త్ క్యాంపు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 18 :**



మండలంలోని చెరువు ముందు సింగారం గ్రామంలో బుధవారం మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. తొలుత గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం డాక్టర్ శివకుమార్ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. రాంప్రసాద్, రవి, పగిడమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రుల ప్రత్యేక పూజలు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 18 :**



మండలంలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మండలంలోని పీవీ కాలనీ, గుట్టమల్లారం, అశోక్‌నగర్, మణుగూరు పట్టణంలోని కాళీమాత ఏరియాతో పాటు మణుగూరు ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్టుమెంట్‌ల వద్దగల అమ్మవార్ల ఆలయాల్లో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా బుధవారం భక్తులు పెద్ద సంఖ్యంలో పూజలు నిర్వహించారు. ఈ శరన్నవరాత్రుల్లో బుధవారం అమ్మవారు శ్రీమహాలక్ష్మీ అలంకరణలో దర్శనమిచ్చారు. ఆయా అమ్మవార్ల ఆలయాల్లోభక్తులు అధిక సంఖ్యంలో పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలి

**అశ్వాపురం,అక్టోబర్18,ప్రభాతవార్త.**




మండలం లోని ప్రతిఒక్కరూ, అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమా వళిని పాటించాలని సీఐ రవీందర్ అన్నారు. బుధవా రం మండలకేంద్రంలోని రైతువేదికలో తహశీల్దార్ ఎం రమాదేవి అధ్యక్షతన అన్ని రాజకీయపార్టీల నాయకులతో అవగాహనా కార ్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నవంబర్30న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వినియోగించుకునేందుకు అంతా సహకరించాలని కోరారు. ఎన్నికల కమీషన్ సూచనలు పాటించాలని తెలిపారు. సోషల్ మీడియాలో ప్రచురితమయ్యే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, సోషల్ మీడియాపై పోలీస్ నిఘా వుంటుందని తెలిపారు. నిజానిజాలు తెలుసుకోకుండా పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించినవారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఎన్నికల సమయంలో విధులు నిర్వర్తించే పోలీసులకు, ఇతరశాఖల సిబ్బందికి సహకరించాలని తెలిపారు. ఎంపీడీఓ వరప్రసాద్, ఆర్ఐలు రాజేశ్వరరావు, నాగమణి, నాయకులు పాల్గొన్నారు.

## బాధితుడి వైద్యఖర్చులకు గౌతమీస్ఫూర్తి ఆర్థిక సాయం

**అశ్వాపురం,అక్టోబర్18,ప్రభాతవార్త.**



మండలపరిధిలోని నెల్లిపాకబంజర పంచాయతీకి చెందిన తడికల చంద్రం గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన బాధితుడు వైద్యఖర్చులకు గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్‌ను ఆశ్రయించగా స్పందించిన సభ్యులు బుధవారం 10వేల రూపాయల నగదును బాధితుడికి ఇంటివద్ద అందజేశారు. నగదు అందజేసినవారిలో ఫౌండేషన్‌సభ్యులు కె సోమయ్య, ఎం ప్రదీప్, ఇ నారాయణరాజు, స్థానిక సర్పంచ్ గొర్రెముచ్చు వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ గొర్రెముచ్చు వెంకటరమణ వున్నారు.

## మల్లెల మడుగు మాజీ ఎంపీటీసీ మృతి

**అశ్వాపురం,అక్టోబర్18,ప్రభాతవార్త.**



మల్లెలమడుగు మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగల్లు 9న్యూస్ రిపోర్టర్ దేవరపు శ్రీను తండ్రి దేవరపు వెంకటయ్య(77)బుధవారం మధ్యాహ్నాం మల్లెలమడుగులోని ఆయన స్వగృహంలో అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన గత నెలరోజులుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. మల్లెలమడుగు మాజీసర్పంచ్ సర్గం బాలనర్సయ్య, ఉపసర్పంచ్ చావా వీరరాఘువులు, మాజీ ఉపసర్పంచ్ కమటం వెంకన్న, మొండికుంట ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్‌నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం మాజీ డైరెక్టర్ ఆవుల రవి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి మృతుని కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## తనిఖీల్లో రూ.80వేల నగదు పట్టుకున్న పోలీసులు

### సరైన పత్రాలు ఇవ్వడంతో తిరిగి నగదు అందజేత

**పినపాక, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఇ.బయ్యారం పోలీసులు ఆధ్వర్యంలో జిల్లా చెక్‌పోస్టు వద్ద ఎన్నికల అధికారులు, పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. బుధవారం నిర్వహించిన తనిఖీల్లో భాగంగా ఓ ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా ఆధారాలు లేని 80 వేల నగదును అదుపులోకి తీసుకుని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులకు అప్పగించారు. అనంతరం నగదుకు సంబంధించి సరైన ఆధారాలు చూపితే తిరిగి నగదును అందజేస్తామని పోలీసుల అధికారులు తెలియజేశారు. నగదుకు సంబంధించిన వ్యక్తులు బ్యాంకులు నుండి నగదు తీసుకు వస్తున్నట్లుగా ఆధారాలు చూపించడంతో వారికి నగదు అందజేసినట్లుగా అధికారులు తెలిపారు.

## ప్రో వాలీబాల్ కోచ్‌గా జిల్లావాసి

**కరకగూడెం,ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామానికి చెందిన కొమరం వెంకటనారాయణ ఎస్‌ఏపీడి నేటి నుండి ఈ నెల 22 వరకు గోవాలో 2023 సంవత్సరానికి గాను జరుగుతున్న ప్రపంచ ప్రో వాలీబాల్ పోటిలకు అసిస్టెంట్ కోచ్‌గా వెళ్లిన సందర్భంగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు హర్షంవ్యక్తం చేశారు

## బిఎస్‌పికి అవకాశం ఇవ్వండి

### బహుజనుల తలరాతలు మారుస్తాం

### నియోజకవర్గ ఇన్‌ఛార్జీ అల్లెంకోటి

**పినపాక, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

50 ఏండ్లు కాంగ్రెస్ పాలించినా, 10 ఏండ్లు బిఆర్ఎస్ పాలించినా బహుజనుల తలరాతలు మారలేదని, బిఎస్‌పి నియోజకవర్గ ఇనార్జీ అలెం కోటి అన్నారు. బుధవారం పినపాకలో గడపగడపకు బిఎస్సీ పార్టీ ప్రచారంలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ ఇచ్చిన హామీలను ప్రశ్నించి ఎండగట్టాలన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్దిదారులకు అందలేదన్నారు. కూతవేటు దూరంలో సింగరేణి, బిటిపిఎస్ సంస్థలు ఉన్నప్పటికి స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు నాయకులు కల్పించలేక పోయారని అన్నారు. పార్టీ జెండా మోసిన వాళ్లకు ప్రభుత్వ పథకాలు ఇస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బిఎస్‌పి అధికారంలోకి రాగానే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించిన పది సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల తలరాతలు మారుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి నల్లగట్ల రఘు, బిఎస్‌పి పినపాక నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షుడు వజ్జా శ్యామ్, పినపాక నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరుణాకర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సలీంబాబ, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పెరుమాళ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జవాబుదారీతనంతో పని చేయాలి

### డిఎల్‌పిఓ పవన్

**పినపాక, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబుదారీతనంలో పని చేయాలని డిఎల్‌పిఓ పవన్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శితో ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహించాలని, ముఖ్యంగా తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. పంచాయతీల్లో విద్యుత్ బకాయిలు లేకుండా చూడాలన్నారు. నిరుపయోగంగా ఉన్న మీటర్లను గుర్తించి విద్యుత్ అధికారులకు సమాచార అందించాలన్నారు. అదేవిధంగా బ్లీచింగ్, శానిటేషన్ పనులు తప్పని సరిగా చేపట్టాలన్నారు. కార్యదర్శులు తప్పనిసరిగా పనిచేసి ప్రజలకు విలువైన సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిఓ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజలతోనే నా ప్రయాణం: వెంకటగౌడ్



**ఇల్లెందు టౌన్,ప్రభాతవార్త:** ప్రజలతోనే నా ప్రయాణం వారు వారు వెళ్లే బాటలోనే నేను వెళ్తానని ఇల్లెందు మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్ అన్నారు. బుధవారం జగదాంబ సెంటర్ ఏక్తాహౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మడత వెంకట్ గౌడ్ తెరాసలో చేరారని డబ్బులకు అమ్ముడు పోయాడని తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదన్నారు. తాను దసరా ఉత్సవాలకు సంబంధించి జమ్మి, ఫారెస్టు గ్రౌండ్‌లలో నిర్వహించేందుకు మంత్రి కేటీఆర్‌ను అనుమతిని ఇప్పించాలని కోరేందుకు వెళ్లగా అనుకొని సందర్భంగా కండువా కప్పుకోవాల్సి వచ్చిందన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ మడత ప్రోటోకాల్ ఉన్న వ్యక్తి అన్నారని పేర్కొన్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ఎక్కడా లేదని పేర్కొనడం గమనార్హం. రాజకీయంగా మూడు సంవత్సరాలు దూరంగా ఉన్నప్పటికీ ఇల్లెందు ప్రాంత ప్రజల కష్టసుఖాలతో నిత్యం పంచుకుంటూనే ఉన్నానని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఇల్లెందులో ఏర్పాటు చేసిన మండపాలన్నింటిని దర్శించుకుని తన వంతు సహాయ సహకారాలను అందించిన విషయం తెలిసిందేనన్నారు. అదే విధంగా దసరా ఉత్సవాలను సతం ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ప్రయత్నం చేస్తున్నానని పేర్కొన్నారు. ఏక్తా హౌజ్ పేరుతో కార్యాలయాన్ని ప్రారంభించుకుని పట్టణంలో పార్టీల గెలుపోటములపై ప్రజాభిప్రాయం సేకరణ చేపడుతున్నానని పేర్కొన్నారు. తనను నమ్మి తనతో ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు సరైన దారిలో వెళ్లే విధంగా ముందడుగు వేస్తానే తప్ప స్వార్థపూరిత రాజకీయాలో, డబ్బులకు ఆశపడో వెళ్లనని స్పష్టం చేశారు. పూటకో జెండా రోజుకో పార్టీ మారే వ్యక్తిత్వం కాదని గడిచిన మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయంగా కుట్ర చేసి సొంత పార్టీనే ఇబ్బందులు పెట్టి టికెట్ ఇవ్వకుండా చేసినప్పటికీ అధైర్యపడలేదన్నారు. రెబల్ పోటీచేసి ఓడిపోయినప్పటికీ బలాన్ని చూపించామన్నారు. ప్రజల సాక్షిగా సీఎం కేసీఆర్ తనకు ఎమ్మెల్సీ, కార్పోరేషన్ పదవి ఇస్తానని మాటిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఏది ఏమైనా ప్రజాభీష్టం మేరకే తన ప్రయాణం ఉంటుందని తనపై వస్తున్న ఆరోపణలను మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తులసీరామ్‌గౌడ్, మేకల మల్లేశ్‌యాదవ్, కమల్‌కుమార్ కోరి, గుండంపల్లి సతీశ్, సీహెచ్ రమేశ్, స్వామినాయక్, విక్కి, గోపి పాల్గొన్నారు.

# కోరానికి టికెట్ ఇస్తే కాంగ్రెస్‌పై ప్రజల్లో విశ్వాసం పోతుంది



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందు నియోజకవర్గంలో కోరం కనకయ్యకు టికెట్ ఇస్తే కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు దృడమైన విశ్వాసాన్ని కోల్పోవాల్సి వస్తుందని కాంగ్రెస్ టికెట్ ఆశించే నాయకులు అన్నారు. బుధవారం ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో రాష్ట్రమంతా తెరాస గాలి వీస్తే ఇల్లెందు ప్రజలు మాత్రం కాంగ్రెస్ టికెట్‌పై గెలిచి స్వార్థపూరితంగా తెరాసలో చేరి కాంగ్రెస్ నాయకులకు వెన్నుపోటు పొడిచారని అన్నారు. మళ్లీ 2018లో హరిప్రియ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి తెరాస తీర్థం పుచ్చుకుని కోరంకు ఏమాత్రం తీసిపోనని స్పష్టం చేసింది. ఇప్పుడు బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యేగా చోటు దక్కదనే అధికార దాహంతో మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరి టికెట్ పై ధీమాగా ఉండటం నియోజకవర్గంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారంతో ఉన్న తమకు ప్రజలు కోరంకు టికెట్ ఇస్తే గెలవడం ఖష్టమని పేర్కొంటున్నారని దీంతో కాంగ్రెస్ ఓటు బ్యాంకు చీలిపోయే అవకాశముందన్నారు. ఇప్పటికైన ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను ఇక్కడ అమలుచేయాలని కాంగ్రెస్ టికెట్‌ను ఆశించే వారిలో ఎవ్వరికి టికెట్ ఇచ్చిన తమకు అభ్యంతరం లేదన్నారు. సేవచేయడానికే వస్తే ఈ ఐదు సంవత్సరాలు పార్టీలో ఉండి సేవాకార్యక్రమాలు చేయాలని పేర్కొన్నారు. లేదా జిల్లాలోని ఏ ఎస్టీ నియోజకవర్గం నుంచైనా టికెట్ కేటాయించాల తప్ప ఇల్లెందు టికెట్ ఇస్తే ఓటమి తథ్యమన్నారు. ఈ సమావేశంలో నాయకులు భూక్యా ధళసింగ్ నాయక్, జడ్పీటీసీ ప్రవిణ్‌నాయక్, డా.జి రవినాయక్, డా.శంకర్ నాయక్, డా.రాంచందర్‌నాయక్, ఆరెం పాపారావు, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా యాదగిరి



**ఇల్లెందు టౌన్,ప్రభాతవార్త:** ఇల్లెందు మున్సిపల్ నూతన కమిషనర్‌గా యాదగిరి బాధ్యతలను చేపట్టారు. ఈ మేరకు నూతనంగా బాధ్యతలను చేపట్టిన కమిషనర్‌ను ఇల్లెందు మున్సిపల్ వైస్ ఛైర్మన్ జానీపాష, ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్లు స్వాతి, తోట లలితశారద, సంద బిందు, చీమల సుజాత, తార, నాయకులు కడకంచి వీరస్వామి, సిలివేరు సత్యనారాయణ, రవితేజ, రవితేజ శాలువాతో సత్కరించారు.

## టోల్‌ప్లాజా వద్ద నగదు పట్టివేత

**నేరడిగొండ, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రోల్‌మామ టోల్ ప్లాజా వద్ద బుధవారం ఎన్నికల నియమావళిలో భాగంగా తనిఖీ చేస్తున్న క్రమంలో రూ.40లక్షల నగదు స్కోడా కార్‌లో తరలిస్తుండగా రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద ఎస్సై సాయన్న, ఫ్లైంగ్ స్కాడ్ టీం రాథోడ్ రాధా పట్టుకున్నట్లు స్థానిక పోలీసు స్టేషన్‌లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి డీఎస్పీ నాగేందర్, సీఐ చంద్రశేఖర్ తెలిపారు. అంతేకాకుండా మహారాష్ట్ర నుంచి స్కోడా కార్‌లో 40లక్షల రూపాయలు పట్టుకున్నట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి ఆధారంగా ఎటువంటి ఆధారాలు లేకుండా డబ్బు తరలించినట్లయితే సీజ్ చేస్తామని తెలిపారు. పట్టుబడ్డ నగదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భారాసకు ఓటమి భయం పట్టుకుంది



**ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:** పదేళ్లపాటు ప్రజలకిచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ ప్రజలను మభ్యపెట్టిన విషయం ప్రజలు గ్రహించారని ఇక ఓటమి తప్పదని భారసకు భయం పట్టుకుందని మాజీ ఎమ్మెల్యే, జట్పీఛైర్మన్ కోరం కనకయ్య అన్నారు. బుధవారం మండలంలోని బొజ్జాయిగూడెంలో గడపగడపకు కాంగ్రెస్‌లో బాగంగా విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ ఆరు స్కీంలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అమలు చేస్తామన్న స్కీంలోనే కాపీకొడ్డటంతో భారస ప్రజల్లోకి వెళ్లలేక పోతుందన్నారు. దళిత బందు, ఆ బందు, ఈ బందు అనే స్కీంలతో సొంతపార్టీ వారికే ఇవ్వడంతో ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోయార న్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ప్రజలంతా కాంగ్రెస్‌తోనే ఉన్నారని తెలిపారు. ఇల్లెందులో హస్తం గుర్తుకే ఓటేసి ప్రతిపక్షాలకు బుద్దిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు, ప్రధాక కార్యదర్శులు ఇతర పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విప్ పుట్టిన రోజు వేడుకలు

**రామకృష్ణాపూర్, ప్రభాతవార్త** చెన్నూర్ నియోజకవర్గం ప్రభుత్వ విప్ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ పుట్టిన రోజు సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని అంగడి బజార్ ఏరియాలో కొలువుదీరిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో బుధవారం రెండవ వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో సుమన్ పేరు మీద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి వేడుకలు జరుపుకున్నారు.




## బిఆర్ఎస్ మోనిఫెస్టో మోస పూరితమైంది: ముద్రగడ వంశీ



**ఇల్లందు,అర్బన్ ఆక్టోబర్18, ప్రబాతవార్త:** ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ విడిదల చేసిన మేనిపెస్టో ప్రజలన మోసం చేసే మోనిపెస్టో అని టీడీపీ ఇల్లందు నియోజవర్గం కోఆర్డినేటర్ ముద్రగడవంశీ అన్నారు. ఈ మేరకు అయన బుధవారం మాట్లాడుతూ, గతం 10 ఏళ్ళ ఇచ్చిన హమీల్లో బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, కేజీ టూ పీజీ ఉచిత విద్య, దళితులకు మూడు ఎకరాల భూమి, 12శాతం గిరిజనులకు రిజర్వేషన్, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, జిల్లాకో సూపర్ స్పెషాలిటి వైద్యశాల, పాలిటిక్నిక్ కళాశాల, నిరుద్యోగులకు నిరుద్యోగ భృత్తి, జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇలా అనేక హమీలు ఇచ్చిన కేసీఆర్ వీటిలో ఒక్కటికూడా నెరవేర్చలేదన్నారు. ఇప్పుడు కొత్తగామళ్లీ ప్రజలను మోసం చేసేందుకు మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. అయన విడుదల చేసిన మేనిఫెస్టో ఆసాధ్యమైందన్నారు. ఇప్పటికే ప్రకటించిన అమలుఅవుతున్న పథకాలకు నిధులు లేక రాష్టన్ని అప్పుల పాలు చేశారన్నారు. ఇదిఇలా ఉండగ త్వరలో టీడీపీకి సంబంధించిన ప్రజారంజకమైన మేనిపెష్టోనువిడుదల చేయన్నుట్లు తెలిఎపారు. ఈ సమావేశంలో నాయుకులు కార్యాకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను భూస్థాపితం చేస్తాం

### ఉద్యమ నాయకుల శపథం



**ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్18, ప్రబాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి అన్ని పోగోట్టుకోని రాష్ట్రం ఏర్పాటు తరువాత పార్టీ గెలుపుకోసం కష్టపడి పనిచేసిన మలిదశఉద్యమకారులకు నేటి బీఆర్ఎస్ నాయకుల వద్ద, ఎమ్మెల్యే వద్ద ఏలాంటి సముచిత స్థానం దక్కక పోగా అవమానే దక్కుతున్నాయని మలిదశ ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఫెన్సనర్స్ భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ, ఎమ్మెల్యే హంరిప్రి, అమెవెంట ఉంటున్న మా ఉద్యమ సహచరుడు దిండిగాల రాజేందర్ తెలంగాణ ద్రోహులకు పార్టీ పదవులు, సంక్షేమ పథకాలు, విలువలు ఇస్లు అవమానిస్తున్నరని ఆరోపించారు. మళిదశ ఉద్యమకారుల సత్తా ఏమిటో త్వరలో జరిగే ఎన్నికల్లో చూపిస్తామన్నారు. మా ఎదుగుదలను, మాకు వచ్చే పదవులనుఅడ్డుకుంటున్న నాయకులను, వ్యక్తులను ఎమ్మెల్యే తన వెంట తిప్పుకుంటు తన గోయ్యిని తానే తీసుకుంటుందన్నారు. టీఆర్ఎస్ కోసం కష్టపడిన మలిదశఉద్యమకారులమైన తాము నేటి బిఆర్ఎస్‌ను భూస్తాపితం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఇల్లందు నియోజకవర్గ అప్పటి టీఆర్ఎస్ అధ్యక్షుడు దేవిలాల్‌నాయక్, ఆత్మకమిటీ ఛైర్మన్ మాజీ టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బావ్‌సింగ్, పట్టణ మాజీ అధ్యక్షుడు ఎర్రబెల్లి కిష్టయ్య, యువజన పట్టణ మాజీ అధ్యక్షుడు ఆదూరి రవి, సుబ్బారావు. రాజు, పోషం, రాజు, నర్సింగ్‌రామచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

# భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు బుధవారం భక్తులకు శ్రీ లలిత దేవి అవతారంలో, వేదాంతపురం వనదుర్గ అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అదే విధంగా జంగారెడ్డిగూడెం రోడ్‌లోని కనకదుర్గమ్మ ఆలయం, రామాలయం వద్ద, మండలంలోని గుర్రాలచెరువు గ్రామంలో వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ ఆలయం, వేదాంతపురం అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి





దేవాలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. వాసవి దేవాలయంలో 108 ప్రసాదాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కాగా సాయంత్రం పలుచోట్ల బతుకమ్మ ఆట పాటలను ఘనంగా నిర్వహించారు.

## ఆన్‌లైన్‌లో విద్యుత్ బిల్లులు చెల్లించండి



**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
విద్యుత్ వినియోగదారులు ఆన్‌లైన్‌లో విద్యుత్ బిల్లులు చెల్లించాలని విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద అధికారులు మాట్లాడుతూ మీ విద్యుత్ బిల్లులను ఎప్పుడైనా, ఎక్కడైనా వెబ్‌సైట్, మొబైల్ యాప్‌ల ద్వారా చెల్లించుకోవచ్చునని అన్నారు. ఆన్‌లైన్‌లో బిల్లులు చెల్లించుకొని సమయం ఆదా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పకడ్బంధీగా చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**
చెక్‌పోస్టుల వద్ద పగడ్బంధీగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ జి వినీత్ ఐపిఎస్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక అంతరాష్ట్ర చెక్‌పోస్టును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం అంతరాష్ట్ర మరియు అంతర్ జిలా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అక్రమంగా నగదు, మద్యం మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు గాను జిల్లాలో అన్ని రకాల భద్రత ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేష్, సిఐ కరుణాకర్, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## వికెడివి కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**
స్థానిక వికెడివిఎస్ రాజు డిగ్రీ కళాశాలలో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. దసరా ఉత్సవాలలో భాగంగా



కళాశాలలో విద్యార్థినిలు పలు రకాల పూలతో తయారు చేసిన ఆకర్షణీయమైన బతుకమ్మలను తీసుకువచ్చారు. వాటిని ఒకేచోట ఉంచి తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ఆడిపాడారు. కాగా 22మంది బతుకమ్మలను తీసుకురాగా వారికి కళాశాల ప్రిన్సిపాల్ వి శేషుబాబు బహుమతులు అందజేశారు.

## సదరం క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోండి

**అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రం కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలలో జరిగే సదరం క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఓ పి కృష్ణయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 27, నవంబర్ 1,8,15,22 తేదీల్లో డిసెంబర్‌లో 6, 13, 20, 29 తేదీల్లో వైద్య నిపుణులచే సదరం క్యాంప్‌లు జరుగుతాయని ఇందుకు గాను మండలంలోని అర్హులు ముందుగా మీ సేవ సెంటర్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు.

## అంతరాష్ట్ర చెక్‌పోస్టును సందర్శించిన డిఎస్పీ



**అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును డిఎస్పీ వెంకటేష్ బుధవారం సందర్శించారు. చెక్‌పోస్టు వద్ద రికార్డులను పరిశీలించిన ఆయన సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. వాహనాలు తనిఖీ చేసే విధంగా, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తనిఖీలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కరుణాకర్, ఎస్ఐలు ఉన్నారు.

## మెచ్చాను మాజీ చేయటమే సిపిఐ లక్ష్యం



**దమ్మపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**
టిడిపి అభ్యర్థిగా గెలిచి ప్రజలను మోసం చేసిఇ బిఆర్ఎస్‌లో చేరిన అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును రేపు జరిగే ఎన్నికల్లో ఓడించడమే సిపిఐ పార్టీ లక్ష్యమని జిల్లా సిపిఐ నాయకులు యార్లగడ్డ భాస్కర్‌రావు పేర్కొన్నారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఏ అభ్యర్థిని బలపరిస్తే అదే అభ్యర్థి పేట నియోజకవర్గంలో గెలుస్తాడని గత 2004, 2009, 2014, 2018లో పార్టీ బలపర్చిన వారే గెలుస్తూ వచ్చారని అన్నారు. బిఆర్ఎస్‌లో చేరిన మెచ్చా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదన్నారు. కెసిఆర్ మరోసారి అమలు కాని పథకాలు పెట్టి ప్రజలను మరొకసారి మోసం చేయాలని బిఆర్ఎస్ చూస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేయడానికి కంకణబద్దులై ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో శివకృష్ణ, సంకుపాక ధర్మ, బెజవాడ రాము, బత్తుల సాయి, జాన్‌బీ, వీరలక్ష్మి, కృష్ణవేణి, నాగమణి, సత్యనారాయణ, శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**
రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని పాటించాలని డిఎస్పీ వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక రైతు వేదిక వద్ద ఎన్నికల నియమావళిపై రాజకీయ పార్టీల నాయకులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వినియోగించుకునేలా ప్రతీ ఒక్కరూ సహకరించాలని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికల కమీషన్ సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కరుణాకర్, ఎస్ఐలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మదన్‌లాల్ గెలుపు కోసం పూజలు

**వైరా రూరల్, అక్టోబర్18,ప్రభాతవార్త:**
వైరా వరసిద్ధి వినాయక మందిరంలో 1వ వార్డుకు చెందిన బూత్ కమిటీ సభ్యులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ అత్యధిక మెజారిటీతో గెలవాలని బుధవారం వినాయక మందిరంలో మదన్‌లాల్ గోత్రనామాలతో అభిషేకాలు పూజలు చేశారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి నేనున్నానని అంటూ ఆప్యాయంగా పలకరించే మదన్‌లాల్ గెలుపు కోసం మేమందరం 1వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బానోతు మదన్‌లాల్‌ని గెలిపించాలని, ప్రతి ఓటరును కలుసుకుంటున్నామని వారు వివరించారు. వార్డులో అత్యధిక మెజారిటీతో ఓట్లు వేయిస్తామని బూత్ కమిటీ సభ్యులు తెలిపారు. వినాయక మందిరం ఛైర్మన్ పుప్పాల



అనంతరామయ్య ఆధ్వర్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు బూత్ కమిటీ సభ్యులు బత్తుల ఫణి, కొమిరి రాజు, బత్తుల రవికుమార్, మందిర సెక్రటరీ రంగా సత్యనారాయణ, కోశాధికారి మాదినేని లక్ష్మణరావు, గద్వాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోట మైసమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీఐ

### సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాట్లు



*కారేపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయితీలో దసరా ఉత్సవాల సందర్భంగా నిర్వహించు కోట మైసమ్మ జాతర ఏర్పాట్లను బుధవారం కారేపల్లి సిఐ తిరుపతిరెడ్డి, ఎస్సై పి రామారావులు పరిశీలించారు. ఈ సందర్భంగా షౌండర్ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాబి రామారావు జాతర ఏర్పాట్లకు సంబంధించి దేవాదాయ శాఖ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పనులను సీఐ, ఎస్సైలనకు వివరించారు. అనంతరం ప్రధానంగా దసరా రోజు నుండి ప్రారంభమయే్య జాతరకు సుమారు లక్ష మందికి పైగా ప్రజలు తరలివస్తారని, వారికి దైవ దర్శనం చేసుకునే క్రమంలో తీసుకుంటున్న ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా జాతర ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించే క్రమంలో సీసీ కెమెరాలను అందుబాటులో ఉంచేలాగా చూడాలని సీఐ తెలుపగా ప్రస్తుతం 16పైగా కెమెరాలతో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భారీ సంఖ్యలో వాహన పూజలు జరిగే క్రమంలో భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. శాంతి భద్రతల పర్యవేక్షణకు సంబంధించి చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. అనంతరం జాతరకు వచ్చే ప్రజలకు త్రాగునీరు, వైద్య సదుపాయం, మౌలిక వసతులను కల్పిస్తున్నామని చైర్మన్ వివరించగా ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాతర జరిగే రోజుల్లో మద్యపానం నిషేదం అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సా సనత్‌కుమార్ ఎండోమెంట్ సిబ్బంది మూడు మోహన్, లలిత, సాయి, కుమార్ పాల్గొన్నారు.

# మత్స్య సొసైటీలలో గిరిజనేతరుల తొలగింపుపై విచారణ

### న్యాయం చేయాలని మత్స్యకారుల వినతి

*కారేపల్లి,అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

సింగరేని మండలం గేటు కారేపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలోని చెరువులపై ఆధారపడి జీవిస్తున్న మత్స్య సొసైటీ సభ్యులను ఏకపక్షంగా తొలగింపు చేయటంపై మండలంలోని మత్స్య సొసైటీల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చేపల వేట జీవనాధారంగా ఎన్నో ఏండ్లుగా జీవిస్తున్న మత్స్యకారులను సొసైటీ నుంచి తొలగింపుపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై బుధవారం మత్స్య సహకార శాఖ స్పెషల్ ఆఫీసర్ తాముండేశ్వరి, ఫీల్డ్ ఆఫీసర్ సరితలు విచారణ చేశారు. ప్రస్తుతం నిబంధన ప్రకారం ఏజన్సీలో గిరిజనుల అదీనంలోనే సొసైటీలు ఉండాలంటూ ఏకపక్షంగా మత్స్యకారులను సొసైటీల నుండి తొలగిస్తున్నారని మత్స్యకారులు ఆరోపించారు. గేటు కారేపల్లిలో 1987లో అన్ని వర్గాల వారు 80మందితో సొసైటీ ఏర్పాటు చేశారు. 30ఏండ్లుగా కలిసిమెలిసి సొసైటీ నడిపించామన్నారు. సొసైటీలలో పూర్వ సభ్యులను తొలగించకూడదని, నూతనంగా గిరిజనేతరులకు సభ్యత్వం ఇవ్వకూడదని అధికారులు ఒక వైపు పేర్కొంటు మరో వైపు సభ్యత్వాలను రద్దు చేస్తున్నారని ఇదేక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఎప్పటి నుంచో సొసైటీ సభ్యులుగా ఉన్న తమకు న్యాయం చేసి సభ్యత్వాలను పునరుద్దరించాలని విచారణ అధికారుల ముందు సొసైటీ సభ్యులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి, పేరుపల్లి మత్స సొసైటీ అద్యక్షులు తురక సాంబ, బుడిగ సత్యనారాయణ, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు తురక నారాయణ, గణపారపు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ వేడుకలు

### కళాశాల ప్రిన్సిపాల్ సింహాచలం



*కారేపల్లి,అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగని కళాశాల ప్రధాన ఆచార్యులు మీటకోటి సింహాచలం బుధవారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రధానాచార్యులు మాట్లాడుతూ.....బతుకమ్మ వేడుకలు తెలంగాన సంస్కృతి సంప్రదాయాలలో ముఖ్య భాగం అని ఈ వేడుకలు నిర్వహణతో తెలంగాణ ప్రపంచం గుర్తింపు పొందింది. బతుకమ్మను అమ్మవారి స్వరూపంగా కాలానుగుణంగా గుమ్మడి పూలు, తంగేడు పూలు పలు రకాల పూలతో గుండ్రంగా పేర్చి మధ్యలో గౌరీ దేవిని పెట్టి అత్యంత భక్తి శ్రద్దలతో పూజించడం అనవాయితీగా వస్తుందన్నారు. అనంతరం ఈ 9రోజుల పాటు మహిళలు మాత్రమే జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగని, తెలంగాణ ప్రజల సంస్కృతికి ప్రతీక అని, మహిళలను ఒక్కచోటకు చేర్చి ఆరోగ్యం, ఆనందాన్ని అందించే పండుగ బతుకమ్మ పండుగని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు జయప్రకాశ్, మోహన్, అధ్యాపకులు మల్లిక, దుర్గాప్రసాద్, వనిత, పార్ధసారథి, రమ, లక్ష్మీనారాయణ, రాంబాబు, యాకయ్య, ఖాసీం, బాబురావు, కవిత, కృష్ణవేణి, పాషా, సుదీర్, సతీష్, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక కుంకుమ పూజలు





*వైరా రూరల్, అక్టోబర్18,ప్రభాతవార్త:*

వైరా సాయినగర్‌లో ఉన్న షిరిడి సాయిబాబా మందింలో శ్రీకోదండ రామాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో బుధవారం మహిళలు పెద్ద సంఖ్యలో కుంకుమ పూజలు నిర్వహించారు. షిరిడి సాయి మందిర కమిటీ రామాలయ ఉత్సవ కమిటీ వారి కుంకుమార్చనలు నిర్వహించారు. అశ్విజశుద్ధ చవితి శ్రీమహలక్ష్మి దేవి అవతారం రోజున మహిళలు పసుపు కుంకుమలతో భక్తిశ్రద్ధలతో పూజించి మహాలక్ష్మి దేవి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఆలయ అర్చకులు రంగుబట్ల ప్రసాద్‌శర్మ, తాటికొండల ఆదిత్య అనంతరామశర్మ సంప్రదాయ సిద్దంగా మహిళా భక్తులచే కుంకుమ పూజలు జరిపించారు. షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో ఆశ్వీజయ శుద్ధ చవితి రోజున శ్రీమహాలక్షినమ దేవి అమ్మ వారి అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారు. సుమారు 600 మంది మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన జరిపారు. ఉత్సవమూర్తికి పంచామృత అభిషేకాలను పూజలు, రామాలయ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు రాజ్యలక్ష్మి దంపతులు, మిట్టపల్లి నాగేశ్వరరావు, అనురాధ దంపతులు నిర్వహించారు. సాయినగర్ షిరిడి సాయిబాబామందిరంలోమధురాంతకం వెంకటేశ్వరరావు దంపతులు నంబూరి రామారావు, శ్రీదేవి దంపతుల హోమం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, రాయల నారాయణ రావు, లగడపాటి బోస్, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు, వెంకటరమణ, లగడపాటి కృష్ణమోహన్, మాదినేని కిషోర్, మిట్టపల్లి కిరణ్ పాల్గొన్నారు.




## సర్పంచ్‌కు షోకాజ్ నోటీసు

*కారేపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ పంచాయితీకి సంబంధించిన ట్రాక్టర్‌ను సర్పంచ్ తన స్వంత పనులకు వినియోగించుకున్నారని వచ్చిన ఫిర్యాదు పై సర్పంచ్ వివరణ కోరుతూ షోకాజు నోటీసు జారీ చేశారు. సీతారాంపురం గ్రామానికి చెందిన బానోత్ ఈర్యా అనే రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సర్పంచ్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ బుధవారం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... సర్పంచ్‌తో పాటు ఎంపీడబ్ల్యుకు కూడా సంజాయిషీ తెలపాలని షోకాజ్ నోటీస్ ఇచ్చామన్నారు.


## ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన



*కారేపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

తప్పనిసరిగా ఎలక్షన్‌లలో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకునేలాగా బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎంపీడీవో చంద్రరశేఖర్, ఎస్సై పి రామారావులు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు అందరికి కూడా సీబీజీలు యాప్ డౌన్‌లోడ్ చేసుకోమని సూచించారు. ఈసీ విజిల్ యాప్ ద్వారా వాళ్ళు ఎన్నికలలో జరిగేటటువంటి అక్రమాల్ని పౌరులు ఏ విధంగా నియంత్రించే అవకాశాన్ని వివరించారు. ఈసీ విజన్ యాప్‌లో వచ్చినటువంటి కంప్లైంట్ ఏదైనా సరే 100నిమిషాల్లోపు తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఓటు వేసి ఎన్నికల్లో మంచి అభ్యర్డులు ఎన్నికలు చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. నూతన ఓటర్లందరికి సమాచారం తెలియజేసి చైతన్యం తీసుకోరావడానికి ప్రయత్నించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం సింహాచలం, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లలిత త్రిపుర సుందరి అవతారంలో కొలువుతీరని దుర్గామాత



*కారేపల్లి,అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో మండల టీఆర్ఎస్ పార్టీ బీసీ సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, కృష్ణవేణి దంపతులు, భక్తమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం లలిత త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్బంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా భక్తులకు కారేపల్లి సర్పంచ్ ఆదేర్ల స్రవంతి చేతుల మీదుగా అమ్మవారి చీరలు సారేగా అందించారు. పూజల అనంతరం భక్తులు తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పిల్లి వెంకటేశ్వర్లు దంపతుల తో పాటు భక్తులు, పూజారి వెంకట నాగ సాయి పాల్గొన్నారు.



# సాయి స్ఫూర్తిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సత్తుపల్లి, అక్టోబర్ 18,(ప్రభాతవార్త):**

మండల పరిధిలోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో బీటెక్ అన్ని బ్రాంచ్‌లు డిప్లొమో మరియు ఎంబిఏ విద్యార్థినులు, మహిళా సాధికారిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఊటుకూరి శేషారత్న కుమారి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో బతుకమ్మ ... బతుకమ్మ ఉయ్యాలో ... బంగారు బతుకమ్మ ఉయ్యాలో, ఒకక్కొ పూవేసి చందమామ ... ఒక్క జమాయే చందమామా అనే పాటలతో విద్యార్థిణులు, మహిళలు ఆట పాటలతో కళాశాల ప్రాంగణం మారుమ్రోగింది. తెలంగాణ సాంప్రదాయ వస్త్ర దారణతో విద్యార్ధునులు బతుకమ్మలకు వైవేధ్యం సమర్పించగా, కళాశాల ప్రాంగణం బతుకమ్మలతో నిండిపోయింది. తెలంగాణ సాంస్కృతికి అద్దం పట్టేలా బతుకమ్మ పండుగను కళాశాల విద్యార్ధులు, మహిళలు, ఉద్యోగినులు జరుపుకోవడకం మంచి



సాంప్రదాయంగా కొనసాగుతుందని ప్రిన్సిపల్ శేషారత్న కుమారి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న బతుకమ్మ పండుగకు ఓ విశిష్టత ఉందని కళాశాల కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బతుకమ్మ పండుగలో ఆట పాటలకే ప్రాధాన్యత అని అన్నారు.

9 రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్దలతో మహిళలంతా కలిసి మెలసి జ రుపుకునే పండుగ అని కళాశాల డైరెక్టర్. డా. చెన్నుపాటి విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక సంస్థ బాధ్యులు రాచమల్ల శ్రీదేవి, లలిత, ప్రతిభ, సుధారాణి, శైలజ, రాణి, నాగతేజ, లీలావతి లతో పాటు అన్ని బ్రాంచ్‌ల విభాగాధిపతులు, కళాశాల విద్యార్థినీ, విద్యార్ధులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## కార్మికులకు దసరా అడ్వాన్స్‌లు చెల్లించాలి : ఏఐటీయుసీ



**సత్తుపల్లి, అక్టోబర్ 18,(ప్రభాతవార్త):**

సింగరేణిలో పనిచేస్తున్నటువంటి కార్మికుల పట్ల సంస్థ అవలంభిసు న్న వ్యతిరేక విధనాలను ఎండగడుతూ ఏఐటియుసి ఆధ్వ ర్యంలో కిష్టారం ఓసీ మేనేజర్, బుగడం రామకృష్ణకు ఏఐటియుసి నాయకులు మెమోరాండం అందజేశారు. కిష్టారం ఓసీనందుజాయింట్ సెక్రటరీ భరణి, ఫిట్ సెక్రటరీ అజ్మత్‌ల ఆధ్వర్యంలో ఏఐటియూసీ గేట్ సమావేశం బుధ వారం జరిగింది. ॰ సింగరేణి సంస్థ కార్మికులకు రావాల్సిన 32 శాతం లాభాల వాటాను మరియు దసరా అడ్వాన్స్‌ను చెల్లించడంలో ఆ సంస్థ కార్మికుల పట్ల వివక్షత చూపుతుందని వెంటనే కార్మికులకు రావాల్సినటువంటి లాభాల వాటాలు చెల్లించాలని భరణి, అజ్మత్‌లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ మైన్స్ ఇంచార్జి సాంబశివరావు, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి గంగాధర నాగేశ్వరరావు, జె. రవి పాల్గొన్నారు.

## మూడు లక్షల రూపాయలు సీజ్

**కల్లూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

కల్లూరులోని పంచదార పరిశ్రమ తనిఖీ కేంద్రం వద్ద ఆంధ్రా నుంచి తెలంగాణ వైపు వస్తున్న వాహనాలలో ఆధారాలు లేని మొత్తం మూడు లక్షల రూపాయలను మంగళవారం రాత్రి స్వాధీనపరచుకుని జిల్లా ఎన్నికల అధికారికి పంపించినట్లు ఎస్సై రఘు, చెక్ పోస్ట్ ఇంఛార్జి స్రవంతిలు తెలిపారు. నిరంతరం నిత్యం నిఘా కెమెరాల్లో రికార్డులలో నమోదు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్సైలు తెలిపారు.

## సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా

**కల్లూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు కల్లూరు ఎస్సై రఘు తెలిపారు. మండల పరిధిలోని కల్లూరు, వెన్నవల్లి, వెస్ట్ లోకారం, కప్పలబంధం, పేరువంచ, లింగాల, చిన్నకోరుకొండి, చెన్నూరు, ఎర్రబోయినపల్లి, పెద్దకోరుకొండి తదితర సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. వాహనాలు పోలీస్ సిబ్బందితో పాటు నగదు, లిక్కర్, గోల్డ్ డ్రగ్స్‌తో సహ నిఘా కోసం సెంట్రల్ ఫోర్స్ బలగాలు త్వరలోనే దిగుతాయని గ్రామాలలో బెల్ట్ షాప్‌లను నియంత్రించనున్నామని, తనిఖీలు ముమ్మరం చేశామని పేర్కొన్నారు. కల్లూరు పట్టణం, పంచదార పరిశ్రమల వద్ద ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, తనిఖీల బృందంతో పాటు ప్రత్యేక స్క్వాడ్ రాత్రి, పగలు గస్తీ బృందం మండలంలో తిరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని ఎస్సై వివరించారు.

## తనీఖిల్లో రూ. 1.25 లక్షల నగదు సీజ్

**పెనుబల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున చేస్తున్న వాహన తనిఖీల్లో భాగంగా మండల పరిధిలోని ముత్తగూడెం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద బుధవారం ఆంధ్ర రాష్ట్రం బాపట్ల నుంచి పాల్వంచ, కొత్తగూడెం వైపు వెళుతున్న వెలగపూడి శ్రీనివాస్ కారును ఆపి తనిఖీ చేయగా ఆయన వద్ద నుంచి సరైన పత్రాలు లేని రూ. 1.25 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సూరజ్ తెలిపారు. నగదును సీజ్ చేసి ఖమ్మం ట్రెజరరీ ఆఫీస్‌కు పంపించినట్లు తెలిపారు.

## ప్రతి నెలా విద్యుత్ బిల్లులను ఆన్‌లైన్‌లో చెల్లించండి

**తల్లాడ, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



ప్రతి నెలా విద్యుత్ బిల్లులను ఆన్‌లైన్‌లో చెల్లించి, విద్యుత్ సంస్థలకు సహకరించాలని తల్లాడ సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఎడిఈ ఎస్.కె. ఖాదర్‌బాబా కోరారు. డిజిటల్ చెల్లింపుల కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని తల్లాడ, కుర్నవల్లి, అన్నారుగూడెం, టిఎల్‌పేటతో పాటు ఏన్కూరు సెక్షన్ పరిధిలో గల విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ బిల్లు చెల్లించడంపై అవగాహన కల్పించారు. విద్యుత్ బిల్లును ఎక్కడికో తీసుకువెళ్ళి లైన్‌లో నుంచొని చెల్లించడం ద్వారా మీ యొక్క అమూల్యమైన కాలాన్ని వృధా చేసుకోవద్దన్నారు. విద్యుత్ బిల్లులను ఆన్‌లైన్‌లో లేదా ఫోన్ పే లేదా గూగుల్ పే లేదా టీ వాలెట్ లేదా బిల్ డెస్క్ యాప్‌ల ద్వారా చెల్లించి మీ సమయాన్ని ఆదా చేసుకోవడం ద్వారా భారతదేశంను డిజిటల్ పేమెంట్‌లో అగ్రస్థానంలో నిలపాలని కోరారు.

## శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు దర్శనం

**తల్లాడ, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



తల్లాడలో గల శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అందంగా తీర్చిదిద్దారు. ఆలయ నిర్వాహకులు లగడపాటి నెహ్రూ, మాధవిల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## మరియమ్మకు నివాళులర్పించిన రాగమయి

**తల్లాడ, ప్రభాతవార్త**



ఇటీవల మృతిచెందిన మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బండి మరియమ్మ దశదిన కర్మలో బుధవారం సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి హాజరై ఆమె చిత్రపటానికి హాజరై నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. తొలుత గ్రామంలో ఇంటింటికి పర్యటించి ప్రజలను కలుసుకుని, వారికి కాంగ్రెస్ మేనిఫెస్టో ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, నాయకులు వడ్డే రామారావు, మారెళ్ళ మల్లిఖార్జునరావు, పొన్నం కృష్ణయ్య, తాళ్ళ జోసెఫ్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మైమూద్ పాషా, బండి చిట్టిబాబు, ఇశ్రాయేలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో ఎన్నికల నిబంధనలపై అవగాహన



**తల్లాడ, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించటం కోసం మహిళీ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొనగా ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, సిడిపిఓ కృష్ణకుమారి ఆధ్వర్యంలో ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు. మహిళలు బతుకమ్మలను పేర్చి, కోలాట నృత్యాలు చేస్తుండగా సి విజిల్ యాప్, నవంబర్ 30న ఎన్నికలు జరుపుతున్న నేపథ్యంలో అవగాహన, వివి ప్యాడ్‌లపై ప్ల కార్డులు బతుకమ్మలపై పేర్చి సంబరాలు జరుపుకున్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంపిడిఓ కోరారు. ఈ సందర్భంగా తల్లాడ ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, తల్లాడ ఈఓ వై. సువర్ణ బతుకమ్మలను ఎత్తుకుని పాటలు పాడారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, మండల పరిషత్ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



## పనులను పారదర్శకంగా చేపట్టాలి

**మునుగోడు అక్టోబర్ 18 ప్రభాతవార్త**

ఉపాధి హామీ పనులను పారదర్శకంగా చేపట్టాలని డిఆర్‌డివో కాలిందిని సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశంలో జరిగిన 13వ విడత సామాజిక తనిఖీలో భాగంగా నిర్వహించిన ప్రజావేదిక కార యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనుల్లో ఎటువంటి తేడాలువచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఆర్‌డివో నవీన్‌కుమార్, వై.ఉపేందర్‌రెడ్డి, స్థానిక ఎంపిడివో ఆర్.భాస్కర్, ఎంపివో కె.సుమలత, ఏపివో శీనయ్య, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, సోషల్ ఆడిట్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల యుద్ధభేరిని విజయవంతం చేయాలి

**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణ అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వైఖరికి నిరసనగా చేపట్టే మాదిగల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ టిఎస్ నియోజకవర్గ ఇంచార్జి రామాంజిసైదులు అన్నారు. స్థానికంగా బుధవారం కరపత్రాలను అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వర్గీకరణ చేపడుతామన్న బిజెపి మాటలు నీటి మూటలుగా మిగిలిలాయన్నారు. ప్రభుత్వ పథకాలలో మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు.

# బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రచారం చేయండి

### -అభివృద్ధిని కాంక్షించే ఉపేందరరెడ్డిని గెలిపించండి-మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బ్రహ్మయ్య

*నేలకొండపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*
ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి విస్తృతంగా ప్రచారం చేయాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. పాలేరు నియోజకవర్గం అభివృద్ధిని నిరంతరం కాంక్షించే బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డిని గెలిపించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన చెప్పారు. బుధవారం గువ్వలగూడెం, ఆరెగూడెం, అనంతనగర్, సదాశివపురం గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీల సమావేశం జరిగింది. ఈ సమావేశాలలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ పాలేరు అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కందాళ



ఉపేందరరెడ్డి గెలుపే ధ్యేయంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సైనికుల్లాగ పని చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశాలలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, స్థానిక పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, మండల రైతుబంధు కన్వీనర్ శాఖమూరి

సతీష్, సదాశివపురం గ్రామ సర్పంచ్ యాతాకుల లక్ష్మీ, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల



బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నల్లాని మల్లిఖార్జునరావు, నంబూరి సత్యనారాయణ, తుళ్ళూరి మోహనరావు, బొలికొండ వెంకటనారాయణ, కోలేటి భాస్కర్, కృష్ణయ్య, వడ్డే రామారావు, ఉపేందరరావు, వడ్డే లక్ష్మయ్య, రంగయ్య, సైదులు, రామనాథం, ఉపేందర్, లక్ష్మణ్, విశ్వాసరెడ్డి, కొమ్ము గోపాలకృష్ణ, కుక్కల సామేలు, చిర్ర అంజి, జిల్లపల్లి అశోక్, రాజా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు సోషల్ మీడియా షూటర్లను రంగంలోకి దింపిన పొంగులేటి



*తిరుమలాయపాలెం, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*
పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసూ దీనిలో భాగంగానే ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు సిద్దం కావాలని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యక్తిగత సహాయకులు తంబూరి దయాకర్‌రెడ్డి బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో పాలేరు నుంచి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని అధిష్టానం ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. పాలేరులోని కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ తిరుమలాయపాలెం మండలాల నుండి సుమారు 100మంది పైగా సోషల్ మీడియా అభ్యర్థులను ఎంపిక చేశారు. ఇంకా 40రోజులు సమయంలో సోషల్ మీడియా వేదికగా పాలేరులో గతంలో జరిగిన అభివృద్ధి ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టేందుకు సోషల్ మీడియా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన కోరారు. పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త శ్రీనన్న అభిమానులు ఒక సైనికుల్లాగా పని చేసి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి సి - విజిల్ యాప్‌ను ఉపయోగించండి

*కామేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :*
ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన, బెదిరింపులకు లేదా ప్రలోభాలకు గురిచేసిన లేదా అనైతిక పద్దతి ద్వారా ఓటర్లను ప్రభావితం చేసిన డబ్బులు లేదా మద్యంను ఓటర్లకు పంచిన వారిపై నిమిషాల్లో రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేయడానికి సి-విజిల్ యాప్ చాలా ఉపయోగపడుతుందని కామేపల్లి ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ బుధవారం అన్నారు.బాధ్యులపై నిమిషాల్లో చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు.

## రూ.లక్ష 98వేలు స్వాధీనం

తాళ్ళగూడెం సెంటర్‌లో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఆధారాలు లేకుండా రూ.లక్ష 98వేలు నగదును కలిగి ఉన్నటువంటి వ్యక్తి నుండి అట్టి డబ్బులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ బుధవారం తెలిపారు.సింగరేణి మండలం భాగ్యనగర్‌తండాకు చెందిన రాజు అనే వ్యక్తి ఆధారాలు లేకుండా రూ.లక్ష 98వేలు నదగదును కలిగి ఉండటంతో వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.అందుకు సంబంధించిన ఆధారాలు చూపించాలని కోరారు.లేని యెడల సీజ్ చేసి చట్టపరంగా ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు.సరైన పత్రాలు చూపితే అట్టి డబ్బులను తిరిగి అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## బిజెపి, బిఆర్ఎస్ అవకాశవాద రాజకీయాలను తిప్పికొట్టాలి

*నేలకొండపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రం లోని బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అవకాశవాద రాజకీయాలను ప్రజలు తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా నాయకుడు బండి రమేష్ పిలుపు నిచ్చారు. బుధవారం చెరువుమాధారం గ్రామం నందు అనారోగ్యంతో బాధపడుతున్న సిపిఎం సీనియర్ నాయకుడు ఏరదేశి పుల్లయ్యను ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్దితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు గత ఎన్నికల సందర్బంగా ఇచ్చిన హామీలను విస్మరించి మరొక సారి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన విమర్శించారు. రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు ఎస్‌కే.మహిమూద్, పాలకుర్తి బోదయ్య, నాగవల్లి తిరుపతయ్య, ఎస్‌కే.మజీద్, కే.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డిడిలు తీసిన యాదవులకు గొర్రెలు పంపిణీ చేయాలి




*నేలకొండపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*
డిడిలు తీసిన యాదవులకు ప్రభుత్వం వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు, డిసిసిబి డైరక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ డిమాండ్ చేసారు. గొర్రెలు పంపిణీ చేస్తారనే ఆశతో డిడిలు తీసిన యాదవులకు అసలు గొర్రెలు పంపిణీ చేస్తారా లేదా అని ఆయన ప్రశ్నించారు. బుధవారం నేలకొండపల్లి నందు విలేకరులతో మేకల మల్లిబాబుయాదవ్ మాట్లాడుతూ గొర్రెల పంపిణీ పథకం కోసం ప్రతి లబ్దిదారుడు రూ.43వేల 750లు చొప్పున డిడిలు తీసారని ఆయన చెప్పారు. గత 15 నెలల కాలం నుంచి ఖమ్మం జిల్లాలో 11వేల మంది డిడిలు తీస్తే కేవలం 780 మందికి మాత్రమే గొర్రెలు పంపిణీ చేసారని ఆయన చెప్పారు. డిడిలు తీసిన వారికి గొర్రెలు పంపిణీ చేస్తారా అనే అనుమానాల ఆంధోళనలు కల్గుతున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం నాయకులు తెల్లగొర్ల చిన్నలింగస్వామి, చిలకల భూషయ్య, మల్లెబోయిన శ్రీనివాసరావు, కనకబండి రమేష్, కుర్రి వెంకటయ్య, కనకబండి కనకరాజు, మేకల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు




## బిఆర్ఎస్‌కి బైరవునిపల్లి ఎంపిటిసి రాజీనామా

*నేలకొండపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*



బిఆర్ఎస్ పార్టీకి చెందిన బైరవునిపల్లి ఎంపిటిసి మెంబర్ మరికంటి ఉమారాణి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసారు. ఈ మేరకు ఎంపిటిసి మెంబర్ మరికంటి ఉమారాణి తన అనుచరులతో కల్సి అధికార బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఎంపిటిసి మెంబర్ మరికంటి ఉమారాణి భర్త మరికంటి రమేష్ బైరవునిపల్లి గ్రామ పంచాయతీ వార్డు మెంబర్‌గా ఉన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో మండల జెడ్పీటిసి మెంబర్, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, భర్త రేణుబాబు ఏకపక్షంగా వ్యవహరిస్తుండటం వలననే తాము బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## ఘనంగా దుర్గామాతకు పూజలు



*నేలకొండపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*
నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం నేలకొండపల్లి గ్రామంలోని పాత పోలీసు స్టేషన్ దగ్గర ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గామాత విగ్రహం వద్ద భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. శ్రీకనకదుర్గామాత విగ్రహం వద్ద స్దానిక భక్తుడు రాజపుత్ర సత్యనారాయణసింగ్ దంపతులు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం, భక్తులకు తీర్దప్రసాదాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారికి శ్రీమహలక్ష్మీదేవి అలంకరణ

*నేలకొండపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*



శ్రీపార్వతి సమేత ఉత్తరేశ్వరస్వామి దేవస్దానం నందు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారికి శ్రీమహలక్ష్మీదేవి అలంకరణ చేసి కనకాభిషేకం నిర్వహించారు. అమ్మవారికి సహస్ర నామార్చన, అష్టోత్తరం, సామూహిక కుంకుమ పూజలు చేసారు. అనంతరం, తీర్థప్రసాద వినియోగం చేసారు. ఈ కార్యక్రమంలో ఆదేవాలయం పూజారి కొడవగంటి శివయ్య, భక్తులు పాల్గొన్నారు.

## 70మంది బైండోవర్ : ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్

*కామేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :*
కామేపల్లి మండలంలో 70మందిని బైండోవర్ చేసి తహశీల్దార్ ఎదుట హాజరు పరచడం జరిగిందని ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ బుధవారం తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు, శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియ జరిగేందుకుగాను ముందు జాగ్రత్త చర్యగా రాజకీయ పార్టీలకు చెందిన వారు, బెల్ట్ షాప్ నిర్వాహకులు 70మందిని బైండోవర్ చేయడం జరిగిందని ఎస్సై ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు.బెల్ట్ షాపులను నిర్వహించవద్దని, నిబంధనలకు లోబడి ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# ఖమ్మం వేగంగా విస్తరిస్తున్న నగరం

**-అత్యధిక సంఖ్యలో ప్రజలు ఇక్కడ ఉండటానికి ఆసక్తి చూపిస్తున్నారు**

**-మురుగు నీటి కేంద్రంగా ఉన్న లకారం నేడు ప్రజలకు ఆహ్లాద ప్రాంతంగా మారింది**

**-రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం నగరం 12వ డివిజన్ నందు ధూళిపాళ్ళ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ... ఖమ్మం వేగంగా విస్తరిస్తున్న నగరం అని, అత్యధిక సంఖ్యలో ప్రజలు ఇక్కడ ఉండటానికి ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. ఒకప్పుడు ఇక్కడ 10వేల లోపు ఉండే గజం నేడు రూ.30 వేలకుపైగా పలకడం ప్రజల ఆస్తుల విలువ పెరిగినట్లు అయిందని, ఇది కేవలం ఇన్ఫ్రాస్ట్రక్చర్‌పై ఖర్చు చేయడం ద్వారానే సాధ్యమైందని అన్నారు. మురుగు నీటి నిల్ల కేంద్రంగా ఉన్న లకారం నేడు ప్రజలకు ఆహ్లాదంతో పాటు పార్కులు, జిమ్‌లు ఏర్పాటు చేసి ఆరోగ్యంను అందించే విధంగా చేశామని అన్నారు. ఖమ్మంలో విద్యా, వైద్య రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దినం అని అన్నారు. ఎన్నికల సమయంలో ఎవరైనా వస్తారు అని, కానీ మనకు ఎం చెయ్యాలి, ఎం చేస్తే ప్రజలకు ఉపయోగపడతాయి అనే కమిట్మెంట్ ఉన్న నాయకుడు అవసరం అన్నారు. విడువడిన తెలంగాణలో ఖమ్మం జిల్లాలో కూడా శాంతి భద్రతలు పటిష్టంగా ఉండాలనే ఉద్దేశంతో ఖమ్మం జిల్లాను పోలీస్ కమిషన్నరేట్ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గర పట్టుబట్టి కమిషన్నరేట్‌ను చేసుకున్నామని గుర్తు చేశారు. అనేక సదుపాయాల కల్పన అనంతరం నేడు ఖమ్మం గ్రోత్ సెంటర్‌గా నిలిచిందని, హైదరాబాద్ తరువాత ఖమ్మం ఆ స్థాయిలో అభివృద్ధి చెందింది అని పేర్కొన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ చేసిన మంచి పనులు మనం తలచుకుని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంను గెలిపించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో విజ్ఞులైన మీరంతా మళ్లీ బీఆర్ఎస్ వైపే నిలిచి ఇక్కడ నన్ను, అక్కడ కేసీఆర్‌ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొండబాల కోటేశ్వరరావు, కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు, కట్టా కృష్ణార్జున రావు, వనమా విశ్వేశ్వరరావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, పోటు సబ్బారావు, వజినేపల్లి శ్రీనివాస్, జట్ల కృష్ణయ్య, తాతా ప్రసాద్, వల్లభనేని రామారావు, శ్రీకాంత్, సరిపుడి గోపి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి: కలెక్టర్





**సుజాతనగర్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:**
అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో పోలింగ్ కేంద్రాల వదనద మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సింగభూపాలెం చెరువు వద్ద బుధవారం నాడు ఉచితంగా అందిస్తున్న రూ.8.89 లక్షల విలువైన 3.50 లక్షల రొయ్య పిల్లలను ఆమె చెరువులో వదిలారు. అనంతరం సుజాతనగర్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. కొతనత ఓటర్ల నమోదు, పోలింగ్ బూత్ వివరాలను బీఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, ఫర్నీచర్, రానయంపులు, మంచినీటి సదుపాయాలు కల్పించాలని అన్నారు. వేపలగడ్డ నిర్మాణంలో ఉన్న ఆర్‌వోబీ వంతెన పనులను పరిశీలించారు. డిసెంబర్ నాటికి బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు ఉపయోగంలోకి తేవాలన్నారు. ఆమె వెంట ఆర్డీవో శిరీష, తహసీల్దార్ శిరీష, ఎంపీడీవో వెంకటలక్ష్మీ, డీఎస్‌వో వీరన్న, ఎంపీవో ఖాన్, డీఎస్పీ రెహమాన్ తదితరులు ఉన్నారు.



## అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

**సుజాతనగర్, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు అసిస్టెంట్ ఇంజనీర్ల పోస్టుల భర్తీ కోసం సీబీఆర్‌టీ (కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్టు) ద్వారా పరీక్షలను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కాలేజీని సందర్శించి పరీక్షా సరళిని, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.



# అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను తనిఖీ చేసిన ఎస్పీ వినీత్





**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:**
అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తనిఖీ చేశారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం అంతర్‌రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా నగదు, మద్యం, మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల భద్రత ఏర్పాట్లను చేసినట్లు చెప్పారు. జిల్లాలో 12 అంతర్‌రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను, 10 అంతర్‌జిలాలన సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ పది రోజుల్లో చేపట్టిన తనిఖీల్లో జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.1,24,55,800 నగదును, రూ.25 లక్షలు విలువ చేసి గంజాయి, రూ.1,77, 900 విలువ గల అక్రమ బెల్లంను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. జూలూరుపాడు, భద్రాచలం, బూర్గంపాడు, అశ్వారావుపేటలో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్ పోస్టులను సందర్శించి అక్కడ విధుల్లో ఎన్న అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు.

## 4వ రోజు ధనలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన లక్ష్మీతాయారమ్మవారు

**-సామూహిక కుంకుమ పూజలు నిర్వహించిన భక్తులు**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవ ప్రయుక్త విజయదశమి శ్రీరామాయణ పారాయణ మహోత్సవాలు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ శరన్నవరాత్రి మహోత్స వాల్లో దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ సన్నిధిలో అమ్మవారు అష్టలక్ష్మి అవతారాలలో భక్తులకు దర్శనమిస్తారు. కాగా బుధవారం నాలుగవ రోజు అమ్మవారు ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు సోమవారం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు శ్రీలక్ష్మి అమ్మవారి సన్నిధిలో అభిషేకం, ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు దేవస్థాన ఆవరణంలోని చిత్రకూటమండపంలో సామూహిక శ్రీరామాయణ పారాయణము, మధ్యాహ్నం 3.30 గంటల నుండి 5 గంటల వరకు శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన, సాయంత్రం 5.30 గంటల నుండి 7 గంటల వరకు విశేష దర్బారు సేవ, నివేదన మహామంత్రపుష్పము ప్రసాద గోష్టి, 7 గంటల నుండి 8.30 గంటల వరకు చిత్రకూట మండపంలో శ్రీరామయాణ ప్రవచనము నిర్వహించారు. రాత్రి 7.30 గంటల నుండి 8.30 గంటల వరకు శ్రీ స్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నేత్రానందపర్వంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు.అనేకమంది దంపతులు కళ్యాణంలో పాల్గొని తరించారు.

## అటవీ ప్రాంతాన్ని కాపాడుతూ జీవనోపాధి పొందాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం ప్రభాతవార్త:**



ఉమ్మడి జిల్లాలోని మారు మూల గ్రామాల్లో జీవిస్తున్న ఆదిమా గిరిజన తెగలు(పివిటిజి) అటవీ ప్రాంతాన్ని కాపాడుతూ జీవనోపాధి పొందాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ సూచించారు. బుధవారం ఐటీడీఏ సమావేశం హాలులో సామూహిక అటవీ గుర్తింపు హక్కు పత్రాలు పొందెందుకు తీసుకోవాల్సిన అంశాలపై కార్యాశాల(వర్క్ షాపు) నిర్వహించారు. దీనిలో ఉమ్మడి జిల్లాలోని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. ఈ హకున్క పత్రాలు ఆదిమా గిరిజనులకు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ పథకం ద్వారా పివి టీజీలకు అటవీ ప్రాంతాల్లో లభించే తేనె, వెదురు, జిగురుతోపాటు పలు రకాల వస్తువులతో లబ్ధి పొందె అవకాశా లుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్‌రాజ్, పివిటిజి సురేష్‌బాబు, ఉమ్మడి జిల్లా అటవీ అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.